VISALAANDHRA VIJAYAWADA Postal No 376

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం ▲ 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: బుధవారం జూన్ 13, 1956 ★ సంచిక 60

బర్మా నూతన ప్రధానిగా యూ బాస్వే ఎన్నిక

రంగూన్, జూన్ 12

బర్మా శాసనసభ నేడు ప్రధాని యూనూ స్థానంలో రక్షణ మంత్రి యూ బాస్వేను నూతన ప్రధాన మంత్రిగా ఎన్నుకుంది. కొత్త మంత్రివర్గ సభ్యుల పేర్లను నేడే నూతన ప్రధాని అధ్యక్షునికి సమర్పిస్తున్నారు.

భారత రైల్వే అధికారులచే జపాన్ రైల్వేల పరిశీలన

టోకియో, జూన్ 12

ముగ్గురు భారత రైల్వే ఉన్నతాధికారులు- జె. దయాల్, కె. బి. మథుర్, హెచ్. డి అవస్థీలు నేడు టోకియో వచ్చారు. వీరు రెండు వారాలపాటు జపాన్‌లో రైల్వే వ్యవస్థను పరిశీలిస్తారు.

భారతదేశంలో పంచశీల నంగీకరించే దేశాల యువకుల సభ

జరపాలని అఖిల భారత యువజన కాంగ్రెస్ సదస్సు నిర్ణయం

***

దేశైక్యత సాధనకు సప్తసూత్ర ప్రణాళిక ఆమోదం

హైద్రాబాద్, జూన్ 11

'పంచశీల' సిద్ధాంతాల నంగీకరించే దేశాల యువకుల మహాసభను భారతదేశంలో ఏర్పాటుచేయాలనే "ప్రపంచ వ్యవహారాల" ఉపసంఘం సూచనను నేడు అఖిలభారత యువజన కాంగ్రెసు సదస్సు ఆమోదించింది.

మూడు రోజులుగా జరుగుతున్న అఖిల భారత యువజన కాంగ్రెస్ సదస్సు నేడిక్కడ పరిసమాప్తం అయింది.

వాలంటీరు ఉపసంఘాలు పేర్కొను విషయాలమీద ఇచ్చిన నివేదికలను సదస్సు ఆమోదించింది

వానిలో ప్రపంచ వ్యవహారాల ఉపసంఘం కేంద్ర ఉత్పత్తిశాఖ ఉపమంత్రి శ్రీ సతీశచంద్ర అధ్యక్షతన పని చేసింది. వారిచ్చిన రిపోర్టులో ఇల్లా తెలిపారు.

"ప్రపంచవ్యవహారాలయెడ భారతదేశం తీసుకొన్న సముచితమయిన దృక్పథంతో కూడిన విధానం ఫలితంగా భారతదేశపు ప్రతిష్ఠ పెరిగింది ప్రపంచ ఉద్రిక్తతా తగ్గింది. అణు బాంబులు ప్రయోగాన్నుల్ని నిషేధిస్తున్నాయి. ఈ సమయంలో భారత యువకులమీద అత్యధిక బాధ్యత వుంది. అల్జీరియాలో వుండనీ, మలయా, గోవాలలో వుండనీ మంచి విధానం తొలగిపోవడం అవసరం. ప్రబుద్ధ ఆసియా, ఆఫ్రికాలు దాని నింక సహించలేవు."

వి. రా. సు. భవిష్యత్తు యెడ ఆశాభావం తెలుపుతూ ప్రపంచయువకులలో వి. రా. సు. యెడ సద్భావాన్ని పెంపొందిస్తున్న దేశాల యువకులతో భారత యువకులు మైత్రి కలుపుకోవాలని కమిటీ ఉద్దేశపడింది.

విద్యార్థులచేత ఓదేశవ్యవహారాలను అధ్యయనం చేయించేటందుకై తరగతుల్ని నిర్వహించాలని సూచించింది సెమ్రూలా ఉపన్యాసాలు, పంచశీలపై పుస్తకాలు, కాశ్మీర్, గోవా, ప్రపంచ యువజన సంస్థలు మొదలగు వానిపై కరపత్రాలు మొదలగునవి చౌకగా యువజన కాంగ్రెస్ సంఘాలకు అందచేయవలసిందని ఉపసంఘం అఖిల భారత కాంగ్రెస్ సంస్థాన్ని కోరింది

విద్యార్థులలో క్రమశిక్షణ

యువకులలోనూ, విద్యార్థులలోను క్రమశిక్షణసమస్యపై నియమించబడిన ఉపసంఘం భారతదేశంలో అత్యధిక సంఖ్యాకులయిన యువకులను గురించి వ్యవహరిస్తున్నారనీ, క్రమశిక్షణ లేకుండా వున్న వారి సంఖ్య చాల తక్కువయనీ అభిప్రాయపడింది. వీరి సంఖ్య తక్కువ అయినా వారిని సరియైనదారిలో పెట్టకపోతే చిట్టచివరకు మన ప్రజాతంత్రానికే ఎసరు పెడుతుందనే భయాన్ని ప్రకటించింది.

విద్యావిధానం సరియైనది కాకపోవడం, తరగతులు పెద్దవయి విద్యార్థులకూ, ఉపాధ్యాయులకూ సంబంధాలులేకుండా పోవడం, తరగతుల బయటచేసేపనులు లేకపోవడం, నైరాశ్యం, నిరుద్యోగం, పొరుగు కార్మిక పరిస్థితులూ ఈ క్రమ శిక్షణా రాహిత్యానికి కారణం అని నివేదిక పేర్కొంది.

జాతీయైక్యత

కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అలిదలీ అధ్యక్షతన 'జాతీయైక్యత' ఉపసంఘం ఇచ్చిన నివేదికను సదస్సు ఆమోదించింది విచ్ఛిన్నకర, అభివృద్ధి నిరోధక శక్తులను ఎదుర్కొనే దృఢంగా నిలబడవలసిందని దేశం కాని యువకులకు నివేదికలో హెచ్చరిక నిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణ సమస్యపై దేశంలో కొన్ని ప్రాంతాలలో జరిగిన దౌర్జన్యాలనూ దురంతాలనూ నిరసించారు

దేశైక్యతను సాధించేటందుకై కమిటీ సప్తసూత్ర ప్రణాళికను సూచించింది. వానిలో ముఖ్యమైన విని ప్రతి సంవత్సరం ఆగస్టు 15 నేడిన 'ఐక్యతా దినం' జరపాలి విభిన్న ప్రాంతీయభాషలను యువకులకు బోధించేటందుకై తరగతులను నడిపించాలి.

సర్వాత్మభావనం భారతీయులపే నపేది గుర్తుంచుకోవాలనీ, జాతీయైక్యతను నెలకొల్పడంలో యువకులు బాగా కృషిచేయాలనీ నివేదిక తెలుపుతూంది

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా · యువకులూ

సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించేటందు కవసరమయిన పునాదులు ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో పడ్డాయనీ, ఇంతవరకు జరిగినపనిని ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఇంకా ముందుకు తీసుకుపోయే బాధ్యత యువకులపై వున్నదనీ "రెండో పంచవర్ష ప్రణాళికా యువకులూ" సమస్యమీద ఉపసంఘం నివేదికలో తెలుపబడింది

ప్రచార సాహిత్యం ప్రకటించీ, ప్రాంతీయ భాషలలో పత్రికలు ప్రకటించీ, వానిని తక్కువపాటి ధరలకు అందుబాటులోకితెచ్చీ, గోష్ఠులు, చర్చలు, వాగ్వివాదాలూ ఏర్పాటు చేసీ రెండో పంచవర్ష ప్రణాళికను ప్రజలకు తెలియ చెప్పవలసిందిగా సదస్సు యువకులకు విజ్ఞప్తి చేసింది

సమాప్తి సభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ ప్రసంగిస్తూ ప్రాంతీయభావాల్లో పరిపాలనా వ్యవహారాలను నిర్వహించే విషయంలో అభిప్రాయభేదం ఏమీలేదనీ, ఒక భాషాప్రాంతంలో ఆ భాష మాట్లాడేవారే అధికారంలో వుండాలనేదే ప్రమాదమనీ అన్నారు.

యువకులు తమదాకా సమస్యలలో చిక్కుకొనక, ఆర్థికంగానూ, సామాజికంగానూ సమాజంలో వున్న వెనకబాటు తనాన్ని తొలగించడానికి పూనుకోవాలని అన్నారు

రాష్ట్రాల ఆర్థిక వ్యవహారాలన్నీ పరస్పరాధారంగా వున్నాయంటూ శ్రీ ఢేబర్ ఇల్లా అన్నారు.

"ఉదాహరణకు హైద్రాబాద్‌ను తీసుకోండి ఈ రాష్ట్రంలో రెండో పంచవర్ష ప్రణాళిక ఖర్చుకై నూరు కోట్లు కేటాయించారు. దానిలో రాష్ట్రంలోపల పనూ ఎయ్యేది 15-20 కోట్లే మిగతాది పైనుంచి వచ్చేదే అందుచేతనే ప్రజల ఆలోచనాధోరణే పూర్తిగా మార్చుకోవాలి.

"సాంస్కృతికంగానూ, ఇతర విధాలుగానూ అల్పసంఖ్యాకులుగా వున్నవారికీ, వెనకబడ్డ తరగతులకీ, ప్రాంతాలకీ సంతృప్తికలిగేలాగ మాడడం యువకుల బాధ్యత"

విద్యార్థులు తరగతుల జాతుల వ్యవహారాలలో ప్రత్యేక కృషిచేసిన యువకుల దళాలు ఆయా ప్రాంతాలకు వెళ్ళి పనిచేయాలని శ్రీ ఢేబర్ సూచించారు.

కమ్యూనిస్టుపార్టీ నుండి శ్రీ నానాదాస్ బర్తరఫు

పొలిట్‌బ్యూరో ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 15

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడైన శ్రీ మంగళగిరి నానాదాస్‌ను పార్టీ సభ్యత్వాన్నుండి తొలగిస్తూ కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో ఈ క్రింది ప్రకటన చేసింది

ప్రజా జీవితంలో బాధ్యతకల స్థానంలో వుంటున్న శ్రీ నానాదాస్ కమ్యూనిస్టుపార్టీ సభ్యునికి వుండవలసిన కనీసనైతిక ప్రమాణాలను సహితం పూర్తిగా వుల్లంఘించాడు. అసహ్యకరంగా వున్న ఆయన నైతిక ప్రవర్తన పార్టీని అప్రతిష్ఠ పాల్జేసేదిగావుంది అలాంటి వ్యక్తికి కమ్యూనిస్టుపార్టీలో ఎలాంటి స్థానంవుండరాదు అందువలన పొలిట్ బ్యూరో ఆయనను పార్టీనుండి తొలగించింది"

శ్రీ మంగళగిరి నానాదాస్ ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గాన్నుండి స్వతంత్ర సభ్యుడుగా కమ్యూనిస్టు పార్టీ సహాయంతో లోక్‌సభకు ఎన్నుకోబడ్డారు. ఆ తరువాత ఆయన కమ్యూనిస్టుపార్టీలో చేరి పని చేస్తున్నారు.

బళ్లారి ఉప ఎన్నికలో శ్రీ చెన్న బసవన్న గెలుపు

2791 ఓట్ల తేడాతో శ్రీ గంగప్ప ఓటమి

బళ్లారి, జూన్ 12

బళ్లారి నియోజక వర్గాన్నుండి శ్రీ హెచ్. చెన్నబసవన్న మైసూరు శాసనసభకు ఎన్నుకోబడ్డారు. ఆయనతో పోటీచేసిన శ్రీ యమ్ గంగప్ప 2791 ఓట్లు తేడాతో వోడిపోయారు.

అంతకుముందు సభ్యుడుగా వున్న శ్రీ గంగప్ప భాషాసమస్యపై రాజీనామాయిచ్చి మళ్ళీ పోటీ చేయడం వలన ఈ ఉప ఎన్నిక జరుపవలసి వచ్చింది.

శ్రీ గంగప్పకు 28917 ఓట్లుకాగా విజయం పొందిన శ్రీ చెన్నబసవన్న గారికు 31708 ఓట్లు వచ్చాయి

శ్రీ టేకూరి సుబ్రహ్మణ్యం వ్యాఖ్య

బళ్లారి, జూన్ 12

బళ్లారి ఉప ఎన్నికలలో శ్రీ చెన్నబసవన్న విజయంపై పార్లమెంటు సభ్యుడు టి. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానిస్తూ బళ్లారిని మైసూరులోనే వుంచాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరియైనదని ఈ ఎన్నిక ఫలితంధృవపరచు తోందన్నారు బళ్లారిలోను చెలుపలూ వున్న ఆంధ్రులు ఇకనైనా ఈ సమస్యపై వాస్తవ దృక్పథాన్ని, నిర్మాణాత్మక వైఖరిని అవలంబించడం అవసరమని అన్నారు

ప్రశాంతంగా పోలింగ్

బళ్లారి, జూన్ 11

కొన్ని చిన్న సంఘటనలు మినహాయిస్తే, బళ్లారి నియోజకవర్గంలో నిన్న పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అధికారులు ఈ ఉపఎన్నిక సందర్భంలో చక్కని ఏర్పాట్లు చేశారు

ఇండియా ఎన్నికల కమిషనర్ శ్రీ సుకుమార్ సేన్ ఆ నేడు చోట్ల పోలింగ్ బూత్‌లను సందర్శించారు.

'శిరోమణి అకాలీదళం స్వతంత్రంగావుంటుంది'

కాంగ్రెస్‌తో కలసిపోయేసమస్య లేనేలేదని శ్రీ తారాసింగ్ ప్రకటన

అమృతసర్, జూన్ 11

అకాలీదళం స్వతంత్ర సంస్థగానే వుంటుందని, కాంగ్రెసుతో చేరిపోయేసమస్య లేనేలేదని శిరోమణి అకాలీదళం అధ్యక్షుడు శ్రీ తారాసింగ్ నేడొక ప్రకటన చేశారు.

పంజాబు భవిష్యత్తు పరిష్కారమైనతరువాత ప్రభుత్వంతో సహకరించే విషయమై ఆలోచించినమాట వాస్తవమేనని శ్రీ తారాసింగ్ అన్నారు.

అంతేకాకుండా కాంగ్రెసుకూ, అకాలీదళానికీ మధ్య సంబంధాలు అభివృద్ధి పొందాయని అనుకోనక్కర లేదన్నారు.

శ్రీ తారాసింగ్ తన ప్రకటనలో ఇంకా ఇలా చెప్పారు

కాంగ్రెసుకూ, మాకూ మధ్యగల సంబంధాలను గురించి అపోహలు సృష్టించడానికై కొందరు ప్రయత్నిస్తున్నారు. నిర్మాణాత్మక కార్యక్రమం, తదితర విషయాలలో ప్రభుత్వంతో సహకరించాలని మేము ఒక నిర్ణయానికి వచ్చాము. కాని మేము సహకారం ఇవ్వకుండా నిరాకరించడానికి కాని, మేము ఒప్పుకోనప్పుడు వ్యతిరేకించడానికి కాని స్వేచ్ఛ కలిగి వున్నాము. ఫలాని చర్య, పద్ధతి దేశశ్రేయస్సుకు అనుగుణంగా లేదని తోస్తే మేము వ్యతిరేకిస్తాము.

కాంగ్రెసు సంస్థకు సంబంధించినంతవరకు మా సంబంధాలు యథాప్రకారంగా వున్నాయి ఏ కాంగ్రెసువాయకునితో మా మేము సంప్రతింపులు జరపలేదు. అలాంటి సంప్రతింపులు జరగడానికి అవకాశం కూడలేదు. ఎందుకంటె అకాలీదళంలో సభ్యుడుగా వుండగా కాంగ్రెసులో సభ్యుడుగా చేరకూడదని కాంగ్రెసు పార్టీ నిషేధిస్తున్నది.

కాబట్టి కాంగ్రెసులో చేరడమంటే అకాలీదళాన్ని రద్దు చేసుకోవడమే కాగలదు. ఇదిఅసాధ్యమైన విషయం. సిక్కు మతాన్ని, భాషాన్ని కాపాడేందుకు అకాలీదళం ఎప్పటి నుండో వుంది పరిస్థితులను బట్టి అకాలీదళం అవసరత ఒక్కొక్కప్పుడు హెచ్చుతూ వుంటుంది. మరొక్కప్పుడు తగ్గుతూ వుంటుంది. మతానికి ప్రమాదం వాటిల్లినప్పుడు అకాలీదళం లాంటి సంస్థ అవసరం హెచ్చుతుంది. అందువలన శిరోమణి అకాలీదళం స్వతంత్ర సంస్థగావుండి తీరవలసిందే. కాబట్టి అకాలీసంస్థ అవసరం లేదని తలచే సంస్థలలో ఒక సమూహానికి వచ్చేసమస్య అసలు లేనేలేదు

ఇంకా యితర మైనారిటీ మతాలవారికి లేని ప్రత్యేకసంస్థ అవసరం సిక్కులకే ఎందుకు వుండాలని ఒక ప్రశ్న రావచ్చు. దీనికి ప్రధానమైన కారణమొకటుంది. అదేమంటే, హిందువులకూ, సిక్కులకూ మధ్య అత్యంతరహిత సాంఘిక, సాంస్కృతిక సంబంధాలున్నాయి. అందువలన సిక్కులకు ప్రత్యేకత లేకుండా వారిని హిందువులు తమలోలీనం చేసుకొనే ప్రమాదంవుంది ఇందుకుపంజాబు హిందువులలో ఒకవర్గం ప్రయత్నం చేస్తోందికూడా.

కాంగ్రెసు సభ్యులు ఇతర సంస్థలలో సభ్యులుగా వుండరాదనే నిషేధం ఒక్క హిందూ రాజకీయ సంస్థలకు మాత్రమే పరిమితం చేయాలని మా వుద్దేశ్యం. ఎందుకనలంటే హిందూ సంస్థలు కాంగ్రెసుకు పోటీ సంస్థలుగా వుంటాయి అని హిందూ రాజ్యాల కోసం, హిందూ ఆధిపత్యం కోసం పని చేస్తాయి. కాని శిరోమణి అకాలీదళం సామాన్యంగా సిక్కు మతం, సిక్కుపంథాలకు సంబంధించిన సమస్యకు తన కార్యకలాపాలను పరిమితంచేస్తుంది విశేషాంక వ్యవహారాల్లో శిరోమణి అకాలీదళాలు తదితర మైనారిటీసంస్థలు దేశంలోవున్న ప్రభుత్వ పోలిసీకే అనుసరించుతూ వుండాలి

పశ్చిమ ఐరియన్‌పై డచ్ ఆధిపత్యం

ఇండొనేషియా మంత్రి విమర్శ

జకార్తా, జూన్ 11

పశ్చిమ ఐరియన్ రాష్ట్రాన్ని ఆక్రమించుకొని వుండడానికి హాలెండ్ చెబుతున్న వాదనలు నానాటి బలహీన మవుతున్నవని ఇండొనేషియా సమాచారమంత్రి సుడీర్జో నేడన్నారు

పశ్చిమ ఐరియన్‌పై డచ్‌వారి ఆధిపత్యాన్ని ప్రపంచ ప్రజాభిప్రాయం బలపర్చడంలేదని ఆయన చెప్పారు డచ్ సామ్రాజ్యవాదం ఇపుడు మరణశయ్యపై తన్నుకులాడుతూందన్నారు. డచ్‌వారు ఆఖరికి పశ్చిమ ఐరియన్‌ని ఇండొనేషియాకు అప్పగించవలసి వస్తుందన్నారు.

ఇండొనేషియాలో విదేశ పత్రికలు

అదుపులో పెట్టడం అవసరమని సూచన

జకార్తా, జూన్ 11

ఇండొనేషియాలో విశేషించి విదేశ పత్రికలు నడిపేపద్ధతి మారాలని సమాచారశాఖమంత్రి సుడీర్జో వార్తా పత్రికల ప్రచురణకర్తల సంఘానికి సందేశం పంపుతూ తెలిపారు.

డచ్చి ఇండొనేషియన్ యూనియన్‌ని రద్దుచేసినందువల్ల, దీని అవసరం మరీ ఎక్కువైందన్నారు రాజ్యాంగం ప్రతిఒక్కటికీ అభిప్రాయ ప్రకటనా స్వాతంత్ర్యం ఇచ్చిందని, అయితే ఈహక్కును అదుపులోపెట్ట వచ్చునని ఆయన అన్నారు.

ఐసెన్‌హోవర్ - నెహ్రూ సమావేశం

ఇంకా ఆలోచనలో వుందట

వాషింగ్టన్, జూన్ 11

జూలై 7-10 తేదీలమధ్య భారత ప్రధాని నెహ్రూకు, అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కుమధ్య జరగవలసిన సమావేశం గురించి ఇంకా ఆలోచన సాగుతోందని వైట్ హౌస్ ప్రెస్ కార్యదర్శి జేమ్స్ హాగర్టీ చెప్పారు

అన్ని కార్యక్రమాలపైన నిర్ణయాలు జరగ్గానే ప్రకటిస్తామని హాగర్టీ చెప్పారు

ఐసెన్‌హోవర్ నేడు తన ముఖ్య సలహాదారైన మెక్నీల్ ఆడమ్స్‌తో ముఖ్యవ్యవహారాలను గురించి చర్చించారు పశ్చిమజర్మనీ ఛాన్సలర్ అడెనోవర్‌కి బుధవారం విందుచేసేటపుడు తన స్థానంలో వ్యవహరించవలసిందని ఉపాధ్యక్షుడు నిక్సన్‌కి ఐసెన్‌హోవర్ అధికార మిచ్చారు

ఐసెన్‌హోవర్ ఆరోగ్యం అద్భుతంగా వుందని డాక్టర్లు నేడు ప్రకటన జారీచేశారు. ఇవాళ కూడా ఆయన 20 అడుగులు నడిచి పడకకుర్చీదగ్గర వెళ్లి, మళ్ళీ వెనక్కి తిరిగి వచ్చారు

ఇటలీ స్థానిక ఎన్నికల్లో వామపక్షాలఘనవిజయం

రోమ్, జూన్ 11

ఇటీవల జరిగిన ఇటాలియన్ మునిసిపల్ ఎన్నికలలో వామపక్షపార్టీలబలం హెచ్చింది. రాచరికపార్టీలు, మితవాద ఫాసిస్టుపార్టీలు బాగా దెబ్బతిన్నాయి.

సెన్టీ జాతీయకాంగ్రెస్ వున్న సోషలిస్టులు ఉత్తర, మధ్య ఇటలీలలో హెచ్చుగా ఓట్లు సంపాదించారు సోషల్ డెమొక్రట్లకు అనుకున్నదానికన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి. కమ్యూనిస్టులకు కొద్దిగా నష్టంవచ్చినప్పటికీ, కొన్ని ముఖ్యమైన ప్రదేశాలలో ఎక్కువ ఓట్లు సంపాదించారు

బోలోగనాలో కమ్యూనిస్టు మేయరుకి గత ఎన్నికలకన్నా 35,000 ఓట్లు ఎక్కువగా వచ్చాయి రోమ్, ట్యూరిన్, వెనిస్ మున్నగువోట్ల క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ మరుపున్న పూర్తి మెజారిటీని కోల్పోయింది.

రోమ్‌లో కమ్యూనిస్టులు, సెన్టీ సోషలిస్టులు, సోషల్ డెమొక్రట్లు తమ ఓట్లను పెంచుకున్నారు ఫాసిస్టులకు, రాచరికవాదులకు నష్టంకలిగింది. ఇక్కడ మేయర్‌ని ఎన్నుకోడానికి క్రిస్టియన్ డెమొక్రట్లు ఫాసిస్టులతో గాని, సోషలిస్టులతో గాని కరవాలి వెనీస్, ట్యూరిన్‌లలోకూడా ఇట్టి పరిస్థితేవుంది. సోషలిస్టులకు క్రిస్టియన్ డెమొక్రట్లకుమధ్య సహకార అవకాశాలున్నాయి

రాష్ట్రీయ ఎన్నికలలో మధ్యకు పార్టీలవారికి 12 లక్షలఓట్లు, వామపక్షాలవారికి కిలక్షల ఓట్లు, మితవాదులకు 2 లక్షల చిల్లర ఓట్లు వచ్చాయి.

తరుపార్టీ స్థానిక ఎన్నికలలో పెద్దవిజయాలు సాధించినందున నగరాలలో ప్రభుత్వ స్థాపన విషయమై క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ తమతో చర్చించాలనిసోషలిస్టులనూచించారు

హెడ్‌కానిస్టేబుల్‌ను ఒకరు కొట్టారని గ్రామస్థులందరిని చావమోదినవైనం

పంజాబుగ్రామంలో పోలీసుల దుశ్చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 11

హెడ్ కానిస్టేబిల్‌ను ఒక గ్రామస్థుడు కొట్టాడనిచెప్పి ఆ గ్రామ ప్రజలందరినీ దయాదాక్షిణ్యం లేకుండా పోలీసులు చావమోది బాధించిన ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది.

పంజాబ్ రాష్ట్రంలోని గుర్గాన్ జిల్లా రూపరాలో యీ ఘటన మే 14 వ తేదీన జరిగింది ఆఘటనకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి

రూపరా గ్రామంలోని ధనిరామ్ అనే ఆసామి యింటిలో దొంగతనం జరిగింది. ఈదొంగతనాన్ని గురించి విచారించేందుకు హెడ్ కానిస్టేబిల్ నుండి ఒక హెడ్ కానిస్టేబిల్ కొంతమంది పోలీసులతో ఆ గ్రామానికి వచ్చాడు.

ఈ సందర్భంలో పోలీసులు ముద్దరు వ్యక్తులను అరెస్టుచేసి వారిని కొట్టారు. అందులో ఒకడు పారిపోతున్నప్పుడు మరొకడు జారిపడ్డాడు.

మళ్ళీ 14 వ తేదీన పోలీసులు వచ్చి గ్రామప్రజలందరినీ ఒక స్థలానికి పిలిచి వారిసమక్షంలో మరల వారిద్దరిని కొట్టారు. జారిపడ్డాడు బంధువొకడు వచ్చి హెడ్ కానిస్టేబిల్‌ను కొట్టాడు. దానితో పోలీసులు వెళ్ళిపోయారు.

ఆ తరువాత కక్ష తీర్చుకొనేందుకు గాను ఒక వందమంది పోలీసులను వెంటబెట్టుకొని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఆగ్రామం వచ్చాడు 14 వ తేదీ ఉదయాన్ని ఆ గ్రామంపై పోలీసులు దాడిచేశారు. పోలీసులు ఇంటింటికి తిరిగి సుమారు అయిదు వందలమందిని ఒక చోటికి తోలారు వారిని ఎక్కడికీ కదలకుండా ఒకే చోట నిలబెట్టారు. కాలకృత్యాలు తీర్చుకోడానికి కూడా అవకాశంలేదు వారికి కనీసం నీళ్ళుత్రాగడానికికూడా అవకాశంఇవ్వకుండా తెల్లజాతుజాతువారు ఎండలోకంటుకుండి పాడుయంత్రం 6-30 గంటలవరకు దయాదాక్షిణ్యం లేకుండా పోలీసులు కొట్టారట గ్రామంలో ఏకి దొంకితే దానిని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారట ఆవులను, గేదలను పాలు సికి తీసుకొని పోయారు వూళ్లోవున్న కోళ్ళన్నింటినీ పోలీసుశ్యాంపుకు పంపించి వండించుకొని తిన్నారు

కాల్పులు జరిగి 20 మంది మరణించి వుంటే తాను సంతోషించి వుండేవాడనని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు బహిరంగంగా చెప్పుకొన్నాడు. అక్కడున్న ప్రజలందరినీ బాగాకొట్టి, బండబూతులు తిట్టిన తరువాత జాదగాని బంధువునిచే చెంపదెబ్బతిన్న పోలీస్ హెడ్ కానిస్టేబిల్‌ను పిలిపించి ఇంతటితో సంతృప్తిపడకూడా అని సూపరింటెండెంటు అడిగాడు హెడ్ కానిస్టేబిల్ తన సంతృప్తిని వెల్లడించిన తరువాత శిక్షమందిని అరెస్టుచేసి తీసుకొని వెళ్లారు

ఈ సంఘటన వివరాలన్నీ తెలుసుకొని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులైన శ్రీ రావి నారాయణరెడ్డి, రాజబహదూర్ గౌడ్‌గార్లు జూన్ రెండవ తేదీ ఆ గ్రామంవెళ్లారు. వెయ్యిమంది ప్రజలు హాజరైన బహిరంగ సభలో ప్రసంగించిన తరువాత వారు డిప్యూటీ కమిషనర్‌ను కలుసుకొన్నారు ఆయనను వారు తీక్రంగా విధంగా నూటిప్రశ్న వేశారు, హెడ్ కానిస్టేబిల్‌ను ఎవరోఒకరు చెంపదెబ్బ కొట్టారనుకోండి అందుకు సంబంధించిన వ్యక్తినో లేక వ్యక్తులనో అరెస్టుచేసేవానికి బదులు గ్రామస్థులందరిపైనా కక్ష తీసుకోవలసిన అవసరం ఏమివచ్చింది? ఒక గ్రామంలో జరిగిన దొంగతనానికిగాను 500 మందిని నిరాకరంగాకొట్టి బాధించవలసిన అవసరం ఏమివచ్చింది?

సూటిగా డిప్యూటీ కమిషనర్ తరుపూటి ప్రశ్నకు సూటిజవాబు చెప్పలేకపోయాడు దొంగతనమునకు సమాధానం చెప్పేందుకు యత్నించాడు. 1947 కు పూర్వం ఆగ్రామంలోచాలమంది నేరస్థులు వుండేవారనీ, అప్పుడప్పుడు పోలీసులు ఆ గ్రామానికి వచ్చి వారిని అరెస్టుచేసి తీసుకొని వెళ్ళే అలవాటు వుందని ఆయన చెప్పాడు. అయితే ఆ తరువాతకూడా ఆ గ్రామంలో అల్లాంటి రౌడీలు వున్నారా అన్న పార్లమెంటుసభ్యుల ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేకపోయాడు.

చిట్టచివరకు - కొంతకాలపు జాప్యప్రతిపాదనలు జరిగిన తరువాత ఈ విషయమై విచారణ జరిపించుతామని డిప్యూటీ కమిషనర్ వారికి వాగ్దానం చేశాడు. ఈ విషయమై పార్లమెంటు సభ్యులిరువురూ పంజాబు ప్రభుత్వ హోమ్‌మినిస్టర్ పార్లమెంటుకు కూడా ఫిర్యాదు చేశారు.

అలెగ్జాండ్రియాలో ఫ్రెంచినౌక బహిష్కరణ

అలెగ్జాండ్రియా, జూన్ 11

ఆల్జీరియాలో ఫ్రెంచి విధానాలకు నిరసనగా, ఫ్రెంచి ఓడ "మార్సాయిల్" నుంచి సరకులు దింపడానికి ఇక్కడ ఈజిప్ట్ కార్మికులు నిరాకరించారు. ప్రయాణీకుల సామాన్లను నానాబీబ్బాకే తీగానికి తీసుకువెళ్లారు.

పోర్ట్‌సయీద్ కార్మికులు గత శుక్రవారంనాడు ఈ ఫ్రెంచినౌకను ఈ విధంగానే బహిష్కరించారు. ఇవాళ జరిగిన సంఘటన చాల తీవ్రమైనదని ఫ్రెంచినౌకా కర్తలవారు భావిస్తున్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ చౌదరి

పార్టీనాయకత్వం నుండి తప్పుకోవాలని ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 11

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ నవకృష్ణచౌదరి రాష్ట్ర శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వాన్నుండి తప్పుకొని నిర్మాణ కార్యక్రమానికి - ముఖ్యంగా భూదాన ఉద్యమానికి తన కాలాన్ని వినియోగించదలచారని ఇక్కడ సన్నిహితవర్గాల ద్వారా తెలియవస్తోంది.

1956 జూన్ 13 బుధవారం
దుర్ముఖినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ
పంచమి ప. 10-52
ఆశ్లేష సా. 2-10

విశాలాంధ్ర

బుధవారం 13-6-56

నిరాయుధీకరణలో రష్యా ముందంజ

అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గుదలకు నిరాయుధీకరణ సమస్యపై ఒక ఒప్పందం కుదరటం అత్యవసరం. కాని అతిప్రధానమైన ఈసమస్యపై లండన్‌లో నెలలతరబడి అగ్రరాజ్యాల ప్రతినిధుల మధ్యజరిగిన చర్చలు ఎట్టి ఫలితాన్ని ఇవ్వలేదు

సోవియట్ ప్రభుత్వం, అంతటితో నిరాశచెందక, తనకు తానై కొన్ని ధైర్యోపేతమైన చర్యలకు పూనుకున్నది. తన సైనిక బలగంలో, 12 లక్షలమంది సైనికులను తగ్గిస్తూ మే 14 న ఒక ప్రకటన చేసింది. ఇలా తగ్గింపబడిన సైనికులలో, జర్మనీ భూభాగంలోఉన్న 30 వేల మంది సైనికులు, మూడు వైమానిక దళాలు కూడా ఉన్నవన్న విషయాన్ని గమనించినప్పుడు, నిరాయుధీకరణ సమస్యా పరిష్కారానికి, సోవియట్ ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత నిస్తున్నదో బోధపడగలదు.

తాము తీసుకున్న చర్యలను వివరిస్తూ ఇతర ప్రభుత్వాలు కూడా ఇట్టి చర్యలను తీసుకోవలెనని విజ్ఞప్తి చేస్తూ రష్యా ప్రధాని బుల్గానిన్ అమెరికా అధ్యక్షుడైన ఐసెన్‌హోవర్‌కు, జూన్ 7న ఒక లేఖ పంపారు ఇదేయూదిరి లేఖలను బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, స్వీడెన్ - ప్రభుత్వాధిపతులకు కూడా బుల్గానిన్ పంపారు.

నిరాయుధీకరణ సమస్యపై ఒక అంతర్జాతీయ ఒప్పందం కుదిరేలోగా ప్రతి ప్రభుత్వం తనకుతానై కొన్ని నిరాయుధీకరణ చర్యలు తీసుకోవాలని బుల్గానిన్ తనలేఖలో తెలియజేశారు. ఇట్టి చర్యలు తీసుకోటంద్వారానే, అంతర్జాతీయ ఉద్రిక్తతతగ్గి, వివిధ రాజ్యాల మధ్య సుహృద్భావం ఏర్పడగలదని, తద్వారా నిరాయుధీకరణ సమస్యపై ఒప్పందానికి రావడంకూడా సులభసాధ్యం కాగలదని బుల్గానిన్ తనలేఖలో స్పష్టంచేశారు. ఈ విషయంలో రష్యా, అమెరికా, బ్రిటన్‌లవంటి అగ్రరాజ్యాలు మిగతా దేశాలకు మార్గదర్శకంగా ఉండాలనికూడా బుల్గానిన్ హెచ్చరించారు.

గత సంవత్సరం జులైలో జెనీవాలో అగ్రరాజ్య నాయక సమావేశం జయప్రదంగా ముగిసిన పిమ్మటనిరాయుధీకరణ సమస్యపై చర్చలు మరింత ఫట్టుదలతో కొనసాగించవలెనని నిర్ణయించబడ్డది. కాని అమెరికా, బ్రిటనులు 'బలాన్ని పెంచుకొని బేరమాడాలనే' తమ విధానాన్ని విడనాడలేదు సాంప్రదాయసిద్ధ ఆయుధాలతోపాటు అణ్వాయుధాలతగ్గింపును కూడా జోడించాలని, ముందు జర్మనీ ఏకీకరణ సమస్యను పరిష్కరించి, ఆ పిమ్మట నిరాయుధీకరణ సమస్యను పరిష్కరించాలని పశ్చిమరాజ్యాల ప్రభుత్వాలు అంతులేని పేచీలు పెడుతూ వచ్చాయి. అన్నిటికంటె సులభ సాధ్యమైన సమస్యపై ముందుగా ఒక ఒప్పందానికి వచ్చినట్లయితే దానిని పరిష్కరించుటద్వారా ఏర్పడిన సుహృద్భావన వాతావరణంలో ఇతరజటిల సమస్యలను కూడా పరిష్కరించగలమని సోవియట్ ప్రభుత్వం బాదిస్తూ వచ్చింది. కాని పశ్చిమరాజ్యాల మొండి వైఖరి ఫలితంగా అతిప్రాధమికమైన నిరాయుధీకరణ సమస్యపైన ఇంతవరకూ ఎట్టి ఒప్పందంకుదరలేదు.

కేవలం చర్చలతో కాలం గడిపే ఈవిషవక్రాన్ని బద్దలు చేయాలని సోవియట్ ప్రభుత్వం నిశ్చయించింది. 1955 లో, తనకు తానై, 6 లక్షల 40 వేల సైనికులను తగ్గించుకున్నది. తిరిగి ఈ సంవత్సరం 12 లక్షల సైనికులను తగ్గించుకున్నది. తాను చేసినట్లే ఇతర అగ్రరాజ్యాలు కూడా, నిరాయుధీకరణ సమస్యపై ప్రత్యక్ష కార్యాచరణకు కదలి, అంతర్జాతీయ సుహృద్భావాన్ని కలిగించుటలో తోడ్పడవలసిందిగా నేడు విజ్ఞప్తి చేస్తున్నది.

ప్రపంచశాంతి కాముకులందరూ సోవియట్ ప్రభుత్వ చర్యను హర్షిస్తారు. మిగతా అగ్రరాజ్యాలు కూడా, నిరాయుధీకరణ సమస్యపై తమవంతు బాధ్యతను నెరవేర్చేందుకై ముందుకు రావలసిందిగా ఆందోళన చేస్తారు. పాశ్చాత్య రాజ్యాలలోని శాంతి కాముకులపైన ప్రజాతంత్ర వాదులపైన నేడు ప్రత్యేక బాధ్యత ఉంది. తమ ప్రభుత్వాలు ఇంతవరకూ అవలంబిస్తున్న మొండి విధానాన్ని విడనాడి, నిరాయుధీకరణ చర్యలకు పూనుకునేటట్లుగా వారు ఆందోళన చేయుగలరని ఆశించుదాం.

అనర్హ కోర్సులు

విశ్వవిద్యాలయ కేంద్రంలో మినహా ఇతర కాలేజీలలో ఆనర్సు, పోస్టు గ్రాడ్యుయేట్ రీసెర్చి కోర్సులను నడిపేందుకు వీల్లేదని ఆంధ్ర విశ్వవిద్యాలయ చట్టం నిషేధించుతోంది. ఇదివరలో గుంటూరులోని ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ నిర్వాహకులు ఆనర్సు కోర్సు నడుపడానికి అనుమతికోరగా ప్రభుత్వం నిరాకరించడంకూడ జరిగింది

మద్రాసు విశ్వవిద్యాలయ చట్టం క్రింద ఇలాంటి నిషేధమేమీలేదు. ప్రెసిడెన్సీ కాలేజీతో పాటు క్రిస్టియన్, లయోలా, పచ్చయప్పా కాలేజీలలోకూడ ఆనర్సు వగైరా ఉన్నత విద్యావకాశాలు వున్నాయి. అందుచేత ఆనర్సు, పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులలో చదివేందుకు మద్రాసులో ఎక్కువమంది విద్యార్థులకు అవకాశాలు లభించుతున్నాయి.

ఆంధ్రలో విశ్వవిద్యాలయ కేంద్రాలైన విశాఖపట్నం, తిరుపతులలోమాత్రమే ఉన్నత విద్యావకాశాలు వున్నాయి అందువలన ఆనర్సు, పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను చదవాలని కోరుతున్న అనేకమంది విద్యార్థులకు సీట్లు దొరుకుటలేదు. ఈకోర్సులను నడపడానికి గుంటూరు, విజయవాడలలోని కాలేజీల నిర్వాహకులు సంసిద్ధతను చూపుతున్నారని కూడ తెలుస్తోంది.

అందుచేత విశ్వవిద్యాలయ చట్టానికి అవురరమైన సవరణ తెచ్చి, ఆర్థికస్తోమతు, నిర్వహణశక్తి గల కాలేజీలకు ఆనర్సు, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను నడిపేందుకు ప్రభుత్వం అనుమతి యివ్వాలి. తద్వారా ఉన్నతవిద్యను అభ్యసించాలని కోరే విద్యార్థులకు అవకాశం కలుగజేయాలి.

మున్సిపల్ కౌన్సిల్‌నే రద్దుచేయడం ప్రజలపై శిక్షవిధించడమే

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలువురి విమర్శలు

విజయవాడ, జూన్ 12

ఈ నెలాఖరుతో విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ గడువు పూర్తికానున్న పరిస్థితుల్లో ఆంధ్ర ప్రభుత్వం ఏడాది వరకు కౌన్సిల్‌ను ఎందుకు రద్దుచేయకూడదో సంజాయిషీ చెప్పుకోవలసిందని ఉత్తరువు జారీచేయడం దారుణమైన చర్య అంటూ పలువురు ప్రతిపక్ష సభ్యులు నిన్న కౌన్సిల్ సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ నిన్న సాయంత్రం గం. 4½ లకు శ్రీ పోతిన గణపతిరావుపాత్రుడుగారి అధ్యక్షత క్రింద సమావేశమైంది క్రిందటినెల 30 వ తేదీని ఆంధ్ర ప్రభుత్వం, మున్సిపల్ కౌన్సిల్‌ను ఎందుకు రద్దు చేయకూడదో సంజాయిషీ చెప్పకోవలసిందని పంపిన ఉత్తరువును చర్చించడానికి ఈ సమావేశం ఉద్దేశించబడింది.

ప్రభుత్వం తన ఉత్తరువులో, విజయవాడ కౌన్సిలు పార్టీ కక్షులతో తన విధులను సక్రమంగా నెరవేర్చడంలేదనీ, మెజారిటీ సభ్యులు కౌన్సిల్ యొక్క కార్యకలాపాలకు అడ్డుతగులుతున్నారనీ, సమావేశాలు సాఫీగా జరక్కుండా అడ్డుకొనేందుకు తరచు క్రమభిన్న ప్రశ్నలను అడుగుతున్నారనీ ఆరోపించింది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి వెంకటేశ్వర్రావు చర్చను ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్షతో యీ ఉత్తరువును జారీచేసిందనీ, ప్రజల ప్రయోజనాలను కాలరాయడమే దీని ఉద్దేశమనీ తెలియజేశారు మున్సిపల్ కౌన్సిల్‌లో నేడు ప్రబలంగావున్న అశ్రిత పక్షపాతం, అవినీతి మొదలైన దుష్టపోకడలకు ప్రస్తుతం అధికారంలోవున్న మైనారిటీ పార్టీయే కారణమని నిరూపించారు 1954 నుంచీ అధికారంలోవున్న వైర్మన్ పార్టీ 1955 నవంబరునుంచి అధిక సంఖ్యాక సభ్యుల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు ప్రస్తుత వైర్మన్‌ను ఆ పదవి నుంచి తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మెజారిటీసభ్యులు చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం ఖాతరు చేయకుండా పక్షపాత దృష్టితో మెలగుతోందనీ, ఏడాది వరకు కౌన్సిల్ నిరర్థకుచేయాలని నిర్ణయించడం నియంతృత్వ చర్య అనీ శ్రీ వెంకటేశ్వర్రావుగారు స్పష్టం చేశారు కౌన్సిల్ సమావేశాల కార్యకలాపాలకు మాటిమాటికీ అడ్డు తగులుతున్నది మైనారిటీ పార్టీయేనని ఉదాహరణలతో రుజువు చేశారు ఉంటే కాంగ్రెసు కౌన్సిల్ లేకపోతే కౌన్సిల్ రద్దు అనే వైఖరితో ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని మంటగలపడమే నన్నారు ఈ నెలాఖరులోగా కౌన్సిల్ గడువు పూర్తికానున్న సమయంలో యిట్టి ఉత్తరువును జారీ చేయడం చూస్తే, ప్రభుత్వానికి ఎన్నికలంటే ఎంత భీతిగా ఉందో బోధపడుతుందన్నారు ఒకవేళ కౌన్సిలే తప్పులు చేసిందనుకున్నప్పటికీ కొత్త కౌన్సిల్‌ని ఎన్నుకోవలసిన ప్రజలకు యెందుకు శిక్షించాలో బోధపడ్డంలేదన్నారు

శ్రీఅట్టారత్తయ్య, ప్రస్తుతవైర్మన్ చట్టంప్రకారం కౌన్సిల్లకున్న హక్కులను రక్షించడంలో విఫలులయ్యారనీ, నిరంకుశమైనరూలింగ్ ద్వారా కౌన్సిల్ కార్యకలాపాలను అడ్డుకొంటున్నారనీ చెప్పారు

శ్రీ జంధ్యాల దక్షిణామూర్తి, ప్రభుత్వ ఉత్తరువులో పేర్కొన్న ఆరోపణలు సత్యదూరమన్నారు ఏకౌన్సిలుకు దుష్పరిపాలనకు బాధ్యులో తీర్పు చెప్పే అధికారం విజయవాడ పౌరులకివ్వాలన్నారు.

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ బూరాడ సీతారాం, రామచంద్రరాజు, చిన సుబ్బయ్యగారలు, వైర్మన్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు తమతమ వార్డులలో చురుగ్గా పనులు చేయించుకొంటున్నారనీ, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఎన్నికలు అడిగినుట్టూ తిరిగినా పనులు జరగడంలేదని విమర్శించారు.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ పొన్నం వీరరాఘవయ్య (బి ఏ, బి ఎల్.) మాట్లాడుతూ, ప్రజాస్వామ్యమూ త్రాలకు కట్టుబడ్డ రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఎన్నికలకు అవకాశ మివ్వకుండా కౌన్సిల్‌నే రద్దుచేయడం నిరంకుశత్వ మనిపించుకొంటుందన్నారు. ఇది మొత్తం కౌన్సిల్ యొక్క గౌరవ మర్యాదలకు సంబంధించిన సమస్య కాబట్టి కౌన్సిలర్లందరూ పార్టీ విభేదాలను విస్మరించి ఏకగ్రీవంగా ప్రభుత్వ ఉత్తరువును నిరసించవలసిందని విజ్ఞప్తి చేశారు.

నిన్నటివరకూ వైర్మన్ పార్టీలో సభ్యుడుగా వున్న శ్రీ గుడివాడ పేర్రాజు ప్రభుత్వ ఉత్తరువును ఆక్షేపిస్తూ, "ఆత్మహత్య" చేసుకోడంతో సమానమైన చర్యకు పూనుకోవలసిందని కౌన్సిల్‌ని కోరుతోందన్నారు.

మైనారిటీపార్టీ తరఫున శ్రీ శిరిపురపు కోటేశ్వర్రావు తన ఉపన్యాసంలో, మెజారిటీపార్టీ చర్యలవల్లనే ప్రభుత్వం యీ ఉత్తరువును జారీ చేయవలసి వచ్చిందనీ, అందుచేత కౌన్సిల్‌ని రద్దుచేయాలనీ తెలియజేశారు

మైనారిటీపార్టీ తరఫున ప్రభుత్వ ఉత్తరువును ఆమోదిస్తూ ఒకతీర్మానం ప్రవేశపెట్టబడింది దానికి ప్రత్యామ్నాయంగా మెజారిటీపార్టీ మరొక తీర్మానాన్ని తయారుచేసింది ఇంతలో రాత్రి దాదాపు గం. 1 కావడంవల్ల చైర్మన్ నేటి సాయంత్రం గం 5లకు సమావేశాన్ని వాయిదా వేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ భవనాలు

14, 15 తేదీలలో ఉభయ ప్రభుత్వాల సంప్రదింపులు

కర్నూలు, జూన్ 12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలకూ, ప్రభుత్వోద్యోగులకూ కావలసిన భవనాల నిర్మాణానికై హైద్రాబాద్ ప్రభుత్వం చయూరుచేసిన పథకాన్ని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బి గోపాలరెడ్డి తమ సహకారులతో కలసి నేడు చర్చించారు

ఈ నెల 14, 15 తేదీలలో హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావుగారితోనూ, హైద్రాబాద్ ప్రభుత్వ ప్రతినిధులతోనూ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి, ఆర్థిక కార్యదర్శి శ్రీ ని. కె. రావు, బిల్డింగ్స్ ముఖ్య ఇంజనీర్ శ్రీ సి శేషావతారంగార్లు సంప్రదింపులు జరిపి ఈ ప్రణాళికపై తుది నిర్ణయాలు చేస్తారు.

ఆసియా ఆఫ్రికా కార్మిక మహాసభ

పాల్గొనేందుకు హింద్ మజుదూర్‌సభ నిరాకరణ

బొంబాయి, జూన్ 7

వచ్చేమాసంలో టోక్యోలో జరుగనున్న ఆసియా ఆఫ్రికా కార్మిక మహాసభలో పాల్గొనరాదని ప్రజా సోషలిస్టుపార్టీ నాయకత్వాన గల హిందూమజుదూర్‌సభా వర్కింగ్ కమిటీ ఇక్కడ సమావేశమై నిశ్చయించింది.

ఆసియా - ఆఫ్రికా కార్మిక మహాసభను సమావేశపరుస్తున్న జపాన్ ట్రేడ్‌యూనియన్ జనరల్ కౌన్సిల్ పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని హింద్ మజుదూర్‌సభ వర్కింగ్ కమిటీ ఈ నిర్ణయం చేసింది.

"కార్మికోద్యమం" అనే సమస్యపై వర్కింగ్‌కమిటీ మూడుగంటలపాటు చర్చించింది. కమిటీ రేపు మరల సమావేశమై ఈ సమస్యపై చర్చను కొనసాగించుతుంది.

సమావేశానికి హింద్ మజుదూర్‌సభ అధ్యక్షుడైన శ్రీ జతిన్ మిశ్రా అధ్యక్షత వహించారు.

శాంతిభద్రతల పేరిట ఆఫ్రికన్లను ప్రవాసానికి పంపించే బిల్లు

— దక్షిణాఫ్రికా పార్లమెంటు ఆమోదం

కేప్‌టౌన్, జూన్ 11

శాంతికి భంగకరంగా వున్నారని భావించిన పక్షంలో ఆఫ్రికన్లను పట్టణాల నుంచి, స్థానిక స్థలాలనుంచి తొలగించడానికి అధికారులకు అవకాశమిచ్చే బిల్లును దక్షిణాఫ్రికా ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది ఈబిల్లుచాల దుర్మార్గమైనదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు

ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించినట్లయితే, చాలమంది ఆఫ్రికన్లకు దక్షిణాఫ్రికా "సైబీరియా" లాగా తయారవుతుందని లేబర్‌పార్టీ నాయకుడు అలెగ్జాండర్ హాప్పెల్ అన్నారు

ఆఫ్రికన్లకు వ్యతిరేకంగా నేమన బిల్లు ప్రభుత్వం చేసిన అప్రతిష్టాకరమైన చట్టాలకు ఇది అదనమవుతుందని యునైటెడ్ పార్టీ నాయకుడు డాక్టర్ డగ్లస్ స్మిట్ అన్నారు సంజాయిషీ కూడా కోరకుండా ఈచట్టంప్రకారం ఆఫ్రికన్లను ఎక్కడికైనా పంపించవచ్చు ఏదైర్య శాంతికి భంగకరమవుతుంది అనే విషయంలో నిర్వచనమే మీ లేదు. స్థానికాధికారులకే విచక్షణాధికారం ఇవ్వబడింది. ఇదంతా అక్రమమని డాక్టర్ స్మిట్ అన్నారు.

బిల్లును 54 - 29 ఓట్లతో పార్లమెంటు ఆమోదించింది.

హిందూస్తాన్ టైమ్స్ సంపాదకుడు శ్రీ కేవలాన్ గాంధి రోమ్‌లో పోప్‌తో 10 నిముషాలపాటు సంభాషించారు

హైడ్రోజన్ బాంబు పరీక్షల దుష్ఫలితాలు

అనేక తరాలకు హానిసంభవం

న్యూయార్క్, జూన్ 10

నిరపాయకరమైన రేడియేషన్ కూడా, దానికి గురైనవారి జీవితకాలాన్ని తగ్గించగలదని అమెరికన్ శాస్త్రవేత్త డాక్టర్ హెర్మన్ ముల్లర్ హెచ్చరిక చేశారు ఈయన 1946 లో ఫిజియాలజీ, వైద్య శాస్త్రాలలో నోబుల్ బహుమానం పొందారు.

"సాటర్డే రివ్యూ" పత్రికలో ఆయన ఒక వ్యాసంరాస్తూ, ఈనాడు జరుగుతున్న హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షలవల్ల ఉత్పన్నమయ్యే రేడియో ధార్మిక ధూళి చేయి చదరపు మైళ్ళ ప్రాంతంలో మానవ జీవితానికి హాని కలిగిస్తుందని పేర్కొన్నారు శరీరంలో ప్రవేశించే రేడియో ధార్మిక కణాల వనుసరించి, మానవుని జీవితకాలం తగ్గిపోతుందన్నారు.

"జరిగే ప్రమాదం ఇరొక్కటే కాదు రేడియోధార్మిక శక్తికి గురైనవారికి తెలివితక్కువ పిల్లలు పుట్టవచ్చు. ఆ పిల్లలకు హెచ్చు రక్తపుపోటు, తరుచు కీళ్ళనొప్పులు, కడుపులో కణుతులు మున్నగునవి రావచ్చు ఇలా కొన్ని తరాలవరకు జరగవచ్చు" అని డాక్టర్ ముల్లర్ వివరించారు.

వార్సాలో శ్రీ రాధాకృష్ణ కార్యక్రమం

శాస్త్రీయ సంస్థల సందర్శన

లండన్, జూన్ 11

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడు వార్సాలో పైన్సు టెక్నాలజీ కాలేజీని సందర్శించినట్లు పోలిష్ వార్తాసంస్థ ప్రకటించింది ఆయనతోపాటు పోలెండ్‌లో భారత రాయబారి శ్రీ కె పి యస్. మీనన్, ప్రొఫెసర్ ఆస్కార్ లాంగేలు కూడా వెళ్ళారు.

ఆ తర్వాత శ్రీ రాధాకృష్ణ, పోలిష్ శాస్త్రీయ పరిషత్తును దర్శించారు. పరిషత్తు అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు ఆయనకు స్వాగతమిచ్చారు "భారతదేశం - పాశ్చాత్య దేశాలు" అనే సమస్యపై శ్రీ రాధాకృష్ణ అక్కడ ఉపన్యసించారు.

అభిప్రాయాలను అణచివేయరాదు

పత్రికల బాధ్యతపై సంపాదకుల సంఘాధ్యక్షుని వివరణ

పాట్నా, జూన్ 11

నూతన విశ్వాసాలను, అభిప్రాయాలను అణచివేసే పక్షంలో పత్రికా స్వాతంత్ర్యానికి తావులేదని అఖిల భారత వార్తా పత్రికల సంపాదక సంఘాధ్యక్షుడు డాక్టర్ సచ్చిదానంద ఇక్కడ రోటరీ క్లబ్‌లో మాట్లాడుతూ అన్నారు.

ఈ సందర్భంలో ఆయనింకా ఇలా అన్నారు.

మనం ప్రతిఒక్కదానిని పరిశీలించి చూడలేనే వైఖరిని అవలంబించాలి మనకిష్టంలేని అభిప్రాయాలను అణచివేసేహక్కు మనకేమీలేదు. కొత్త సిద్ధాంతాలకు అవకాశమివ్వాలి అవి మంచివైతే నిలబడతాయి. లేకపోతే నశించుతాయి కొత్తఅభిప్రాయాలకు పత్రికలు అవకాశ మివ్వాలి.

మాస్కోలో యెమెన్ రాకుమారుడు

విమానాశ్రయంలో షెపిలోవ్ ప్రభృతుల స్వాగతం

లండన్, జూన్ 11

యెమెన్ రాకుమారుడు ఎమిర్ సీఫ్‌ఎలా ఇస్లాంఎల్‌బాదా సోవియటులో మూడువారాల పర్యటనకై నేడు మాస్కో వచ్చారు యెమెన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి, రక్షణ మంత్రి కూడా ఈయనే సోవియట్ సందర్శిస్తున్న ప్రప్రథమ అరబ్ నాయకుడికిదే

మాస్కో విమానాశ్రయంలో ప్రథమ ఉపప్రధాని పెర్వూఖిన్ విదేశాంగమంత్రి షెపిలోవ్ తదితర ప్రభుత్వ నాయకులు యెమెన్ రాకుమారునికి స్వాగతమిచ్చారు.

విడాకులు,వ్యభిచార వార్తలు

ప్రకటించరాదని ఈజిప్టులో నిషేధం

కైరో, జూన్ 11

కుటుంబ జీవితాన్ని విచ్ఛిన్నరిపచే విడాకులు, వ్యభిచారం, తత్సంబంధమైన ఘటనలను పత్రికలలో ప్రచురించ డాన్ని నిషేధించే బిల్లును ఈజిప్ట్ మంత్రివర్గం పరిశీలిస్తున్నది.

ఈ బిల్లుప్రకారం పత్రికలు తమ ఒరాఖుచుల పట్టికను ప్రచురించాలి సైనిక దళాల సంచార వార్తలను ప్రకటించరాదు.

ఈజిప్ట్‌లో జనరల్ ఎన్నికలు జూన్ 28 న జరుగకాయి ఆలోగా పెన్సార్‌షిప్ తొలగించాలని ప్రభుత్వ ప్రయత్నం పై బిల్లు దానికి సంబంధించినదే.

న్యూయార్కుకు కృష్ణమీనన్ రాక

న్యూయార్కు, జూన్ 11

భారతమంత్రి శ్రీ వి కె కృష్ణ మీనన్ నేడు లండన్ నుంచి న్యూయార్కుకు చేరుకొన్నారు ఇక్కడ సమావేశమౌతున్న ఐ. రా. స. ధర్మకర్తృత్వ సమితిలో భారత ప్రతినిధిగా ఆయన పాల్గొంటారు.

ఆయనిక్కడ 15 రోజుల పాటుండి తిరిగి లండనుకు వస్తారు లండన్‌లో అప్పటికి కామన్వెల్తు ప్రధానుల మహాసభ ప్రారంభమౌతుంది

దక్షిణదేశపు నదీ లోయల్లో ఖనిజ తైలం

లభించే అవకాశాలున్నాయని శ్రీ కె. డి. మాలవీయ ప్రకటన

బెంగుళూరు, జూన్ 12

కావేరినది ప్రవహిస్తున్న ప్రాంతంలో ఖనిజతైలం దొరుకుతుందేమో పరిశీలించడానికి భారత ప్రభుత్వం ఆలోచిస్తూందని కేంద్ర సహజ సంపదలమంత్రి శ్రీ కె. డి. మాలవీయా ఇక్కడన్నారు.

దక్షిణభారతదేశంలో కొన్ని నదుల డెల్టాలలో ఖనిజతైలం దొరకగలదని భూగర్భ శాస్త్రజ్ఞులు చెప్పేరనీ, ఈమధ్య భారతదేశంలో పర్యటించిన రష్యన్ నిపుణులు కూడా అదే అభిప్రాయం వెలిబుచ్చినట్లూ శ్రీ మాలవీయ అన్నారు.

నూనె దొంకే చోట్లను పరిశీలించాలంటే పరికరాలూ, సాంకేతిక నిపుణులూ అవసరం అనీ ఆలోచం తీరగానే పని ప్రారంభించగలమనీ ఆయన అన్నారు.

కాని హిమాలయ - వింధ్యాచలాల మధ్య భూమిలో నూనెకొరకే అవకాశాలు నాల హెచ్చు వున్నాయని ఆయన అన్నారు.

బంగారు గనులను జాతీయం చేస్తే ఇచ్చే నష్టపరిహారం

నిర్ణయానికై త్రైపాక్షిక సమావేశం

బెంగుళూరు, జూన్ 12

కోలారు బంగారుగనుల్ని జాతీయం చేసేటట్లయితే వాని నిప్పుడు నిర్వహిస్తున్న బ్రిటిష్ కంపెనీకి ఇవ్వవలసిన నష్టపరిహారం సమస్య త్వేదంకోసం నిన్నటినుంచి ఢిల్లీలో కంపెనీ ప్రతినిధులకూ, మైసూరు, భారత ప్రభుత్వ ప్రతినిధులకూ త్రైపాక్షిక సమావేశాలు ప్రారంభం అయ్యాయని కేంద్ర సహజసంపదల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడుదయం ఇక్కడన్నారు.

గనులను జాతీయంచేసే హక్కు రాష్ట్రప్రభుత్వాని కున్నదనీ, వాని పరిహారం విషయంలో భేదాభిప్రాయాలు కలగడంచేత కేంద్రం కలిగించుకోవలసి వచ్చిందనీ శ్రీ మాలవీయ అన్నారు.

ఇతర విదేశీ కంపెనీలను సంతృప్తిపరచడం కోసం ఇన్సూరెన్సు కంపెనీలను జాతీయం చేయడంలో అవలంబించిన విధానాన్నే ఇక్కడా అనుసరించవలసి వుంటుందని శ్రీ మాలవీయ అన్నారు. అందుచేత నష్టపరిహార సమస్యమీద రాజకీయ నాయకులు తలపట్టు పట్టకోవక్కర లేదన్నారు.

"బంగారు గనుల్ని జాతీయం చేయాలని మైసూరు ప్రభుత్వం నిర్ణయించింది వారికి సాధ్యమయినంత త్వరగా సాయపడాలి. సాయం చేసేటప్పుడు విశేషమైన పెట్టుబడిదారులు తమ విషయంలో ప్రభుత్వం తొందరపాటుతనంగానూ, అక్రమంగానూ ప్రవర్తించిందనుకోకుండా జాగ్రత్త పడాలి"అని శ్రీ మాలవీయ అన్నారు.

శాసనోల్లంఘన ఉద్యమం

సోషలిస్టుపార్టీ జాతీయ కమిటీ వైఖరి

హైద్రాబాద్, జూన్ 11

ప్రజల ప్రాథమిక కోర్కెలు తీర్చడానికిగాను శాసనోల్లంఘన ఉద్యమం లేవదీయాలని బీహారు సోషలిస్టుపార్టీ ఇటీవల చేసిన తీర్మానాన్ని సోషలిస్టుపార్టీ జాతీయకమిటీ ఆమోదించింది.

బీహారు సోషలిస్టుపార్టీ సూచించిన కనీస కోర్కెలు ఇవి లాభసాటి కాని వ్యవసాయంపై పన్ను రద్దు చేయాలి. కనీస ఆదాయానికి పదిరెట్లకు మించకుండా గరిష్ఠ ఆదాయం నిర్ణయించాలి. దున్నే వానికే భూమి ఇవ్వాలి. వ్యవసాయ కూలీలకు కనీస వేతనం నిర్ణయించాలి భూమిని సమానంగా పంచిపెట్టాలి అభిశృతిపన్ను రద్దుచేయాలి నీటి తీర్వ హెచ్చింపును తొలగించాలి

అ. భా. గని పనివారి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం

ధన్‌బాద్, జూన్ 11

భారతీయ గని పనివారల ఫెడరేషన్ కార్యవర్గం సమావేశం ఈ నెల 4, 5 వ తేదీలలో ధన్‌బాద్‌లో పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. బి. విఠలరావు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో గన పనివారలపై ట్రిబ్యునల్ యిచ్చిన అవార్డును గురించి చర్చించి, దానిపై ఒక ప్రకటనను ఆమోదించింది. ఈ అవార్డును నిర్వచించి, అమలుపరచేందుకుగానూ ఒక త్రైపాక్షిక కమిటీని నియమించవలసిందిగా, భారత ప్రభుత్వాన్ని ఫెడరేషన్ కోరుతోంది ఈ అవార్డుపై హిందీ, బెంగాలీ, తెలుగు భాషల్లో ఒక కరపత్రాన్ని కూడా కార్యవర్గం ప్రకటింప నిశ్చయించింది.

ఫెడరేషన్ వచ్చే వార్షిక మహాసభను మజారీబాగ్ బొగ్గు గనులవద్ద జూలై - ఆగస్టు మాసాల్లో జరపాలని నిశ్చయించారు

బొగ్గుగని కార్మికులను గురించి కార్యవర్గం మరికొన్ని తీర్మానాలను చేసింది

నోబెల్ బహుమాన గ్రహీతల సమావేశం

పాల్గొనేందుకు బెర్లిన్‌కు డాక్టర్ రామన్ పయనం

బెంగుళూరు, జూన్ 11

ప్రపంచంలో నోబెల్ బహుమతులను పొందినవారి సమావేశం జర్మనీలోని లిండ్వాలో జూన్ 25 నుండి 29 వరకూ జరుగుతుంది. ఆ సమావేశంలో పాల్గొనేందుకుగాను డాక్టర్ సి వి. రామన్, జూన్ 17 వ తేదీన బయలుదేరి బెర్లిన్ వెళుతున్నారు.

డాక్టర్ రామన్‌కు భౌతిక శాస్త్రానికి 1930 లో నోబెల్ బహుమతి యిచ్చారు

డాక్టర్ రామన్ జూలైమధ్యలో మళ్ళీ బెంగుళూరుకు చేరుకొంటారు.

వర్ణభేద నిర్మూలనకై శ్రీ భావే కార్యక్రమం

మద్రాసు, జూన్ 11

తమిళనాడులో భూదానోద్యమంతో ఖాదీ, గ్రామపరిశ్రమలు, ఆధారవిద్య, వర్ణభేద నిర్మూలన సమస్యలుకూడా జోడిస్తానని శ్రీ వినోబాభావే నేడు అన్నారు.

వాలాజాబాద్‌లో గ్రామపరిశ్రమలసంఘ కార్యకర్తలతో ప్రసంగిస్తూ శ్రీ భావే ఇట్లా అన్నారు

"సర్వోదయ సిద్ధాంతాన్ని ప్రజలు అంగీకరించారు. కాని, అదిప్పుడే ఆచరణలోకి రావడం కష్టం అని అంటారు. ఆచరణయోగ్యమేనని భూదానోద్యమమే నిరూపించింది. లక్షల ఎకరాల భూదానం, వందల కొద్ది గ్రామాల గ్రామదానం సాధించాము గనుక ఇప్పుడు భూదానంతో ఖాదీ, గ్రామపరిశ్రమలు, ఆధారవిద్య, వర్ణవిభేద నిర్మూలనమూ జతపరచవలసిన సమయం వచ్చింది. నేనిప్పుడు తమిళనాడులో ఆ పనికి పూనుకోదలిచాను"

విదేశ సహాయానికి 380 కోట్ల డాలర్లు

అమెరికా శాసనసభ ఆమోదం

వాషింగ్టన్, జూన్ 11

380 కోట్ల డాలర్ల విదేశ సహాయ బిల్లును నేడు అమెరికన్ శాసనసభ ఆమోదించింది అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ కోరిన మొత్తంలో ఇది 100 కోట్లు తక్కువ ఈ బిల్లును ఇప్పుడిక సెనేట్ ఆమోదించవలసి వుంది.

సెనేట్‌లో ఈబిల్లును ఇంకా కొంత కత్తిరించడానికి కొంతమంది కంకణం కట్టుకుని వున్నారు.

దొరికినది

రెండురోజులక్రిందట, యమ్. రామకృష్ణారెడ్డి 47706 A సీరియల్ నెంబరుగల SSLC రిజిస్టరు పుస్తకం సర్టిఫికెట్సుతోసహా దొరికినది. పై పుస్తకం యొక్క స్వంతదారు విశాలాంధ్ర - విజయవాడ ఆఫీసునకు వచ్చి తీసికొనవచ్చును.

బి. వి. యస్‌సి. డిగ్రి పొందుటకు విద్యావిధానము

హైద్రాబాద్ నందలి వెటర్నరీ కాలేజీలో బి. వి. యస్‌సి డిగ్రీ కోర్సుకు ప్రవేశము పొందుటకై ఆంధ్ర అభ్యర్థులనుండి నిర్ణయించిన ఫారములలో 7 స్థానములకు దరఖాస్తులు ప్రిన్సిపాల్ ఆంధ్ర వెటర్నరీ కాలేజి, బాపట్ల, గుంటూరుజిల్లా, వారికి 20-6-56 తేదీలోగా అందునట్లు కోరబడుచున్నవి.

ఎనిమిది అణాలు మనియార్డరు ద్వారాగాని, లేక రొఖంగా కాలేజి ఆఫీసులో పనివేళలలో చెల్లించిగాని, దరఖాస్తు ఫారము, ప్రాస్పెక్టస్‌గల సెట్టు ప్రిన్సిపాల్, ఆంధ్ర వెటర్నరీ కాలేజి, బాపట్ల, గుంటూరుజిల్లా వారి నుండి పొందవచ్చును చెక్కుగాని, పోస్టల్ ఆర్డరుగాని అంగీకరింపబడదు అభ్యర్థులు 9"×4" పరిమాణంగల కవరుమీద తమ అడ్రసువ్రాసి, ఒక అణా పోస్టుబిళ్ళ అంటించి ప్రిన్సిపాలుకు పంపాలి. హైద్రాబాద్ వెటర్నరీ కాలేజిలో చేర్చుకొనబడిన విద్యార్థులకు 1956 సం॥లో స్టయిఫండు యివ్వబడదు. నిర్ణయించిన తేదీ తరువాతగాని లేక లోపాలతో వచ్చిన దరఖాస్తులు సాధారణంగా నిరాకరింపబడును.

డైరెక్టరు ఆఫ్, ఆనిమల్ హజ్‌బెండరీ, (ఆంధ్ర)
మద్రాసు-8 9-6-56

ANDHRA GOVERNMENT PRESS, KURNOOL

Applications are invited for the following posts upto 26-6 56

1. Mono Key board Operators 2
Scale of pay 100 5-150 plus usual allowances
Qualifications Arrange setting speed minimum 5000 corrected ems with 6000 ems per hour to cross efficiency bar. Must be fully conversant with the correct fingering of the keyboard Must possess theortical and practical knowledge of the key board mechanism and complete knowledge of the lay out of the characters of the fount in the matrix case of the casting machine and the "set" of the fount which will decide the key measure of the line

2 Senior - Binder (5)
Scale of pay 5 2 55-ER-1 65 plus usual allowances
Qualifications Practical knowledge and sufficient experience of the duties to be performed in the post

3 Asst Foreman (3)
Scale of pay 35 2 55 ER-1 65 plus usual allowances
Qualifications (i) Possession of the diploma in printing with practical experience or (ii) Practical experience as a printer with an allround knowledge of printing press and machine work

4 Compositors (3)
(a) One Compositor having proficiency in English and Malayalam (b) One Compositor having proficiency in Kanarese and Hindustani (c) One Compositor having proficiency in Oriya, Devanagari, and Grantha
Scale of pay 40 2 60 3 75 plus usual allowances
Qualifications Hand setting speed over 800 corrected ems per hour including distribution practical knowledge and experience in all kinds of making up imposing and display work

5 Reader (1)
Scale of pay 45 3 60-ER-2½ 85 plus usual allowances.
Qualifications A pass in Government Technical Examination in proof reading work (Lower Grade)

6 Transcriber (1)
Scale of pay 90 5-150 plus usual allowances
Qualifications B A able to read fluently and write Telugu and Kanarese

The above posts are Temporary but likely to be made permanent The applications together with the copies of certificates and testimonials should reach the undersigned on or before 26 6-56 Candidates selected will have to appear for interview, trial or appointment at their own expences The applicants should bring original certificates for interview

The applicants should in veribaly furnish the following particulars in their applications
1 Name of the candidate
2 Full address
3 Father's name
4 Post applied for
5 Nationality
6 Place and date of birth
7 Educational qualifications.
8 Technical qualifications
9 Other special qualifications
10 Previous experience
11 Whether the applicant has previously applied for

The results of the interview will not be communicated to the candidates and no correspondence in this regard will be undertaken

SUPERINTENDENT

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

బి. ఎ. ఆనర్సు, బి.ఎస్‌సి. ఆనర్సు

వాల్తేరు, జూన్ 11

ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయ బి. ఎ ఆనర్సు, బి. యస్‌సి ఆనర్సు పరీక్షలకు హాజరైనవారిలో క్రింది నెంబర్లుగలవారు ఉత్తీర్ణులైనారు

బి. ఎ. ఆనర్సు

పార్టు 2

బ్రాంచి VI తెలుగు లాంగ్వేజి, లిటరేచరు

ప్రథమశ్రేణి 261 262 268 269
ద్వితీయశ్రేణి. 266 267
తృతీయశ్రేణి. 268
265 నెంబరు ఫలితం తరువాత ప్రకటించ బడుతుంది.

బి. యస్‌సి. ఆనర్సు

పార్టు - 2 మేథమేటిక్స్ (సబ్‌సిడియరీ)

(ఫిజిక్సుగాని, కెమిస్ట్రీగాని జియాలజీ యాజ్ మెయిన్)

ప్రథమశ్రేణి 417 422.
ద్వితీయశ్రేణి 418 419 420 477 541 542
తృతీయశ్రేణి 385 387 390 411 412 413 414 415 421 425 426 427 428 430 432 478 480 481 482
386 409 429 431 473 475 నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించ బడతాయి.

కెమిస్ట్రీ

(సబ్‌సిడియరీ)

(ఫిజిక్సుగాని, బాటనీగాని, జూలజీగాని, జియాలజీ యాజ్ మెయిన్)

ప్రథమ శ్రేణి 433 435 436 437 440 441 442 443 444 446 448 449 450 451 498 499 500 501 503 506 525 528 532 558 560 561 563.
ద్వితీయ శ్రేణి 434 439 445 504 530 533 557 559
తృతీయశ్రేణి 438 502 517 556 565.
ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి.
447 526 529 534 562 564.

పార్టు 1

(కెమికల్ టెక్నాలజీయాజ్ మెయిన్ మేథమేటిక్స్)

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి 581.
తృతీయశ్రేణి 579 580 582 588 594 585 586 588 589.

కెమిస్ట్రీ

ప్రథమశ్రేణి లేదు.
ద్వితీయశ్రేణి 517 578 579 583
తృతీయశ్రేణి 581 582.

పార్టు - 2

(కెమికల్ టెక్నాలజీ యాజ్ మెయిన్)

ప్రథమశ్రేణి 591 592 593 594 597 598 599
ద్వితీయశ్రేణి. 590 595.
తృతీయశ్రేణి 596 600.

బి ఫారం డిగ్రీ పరీక్ష

పార్టు 1 కెమిస్ట్రీ

ప్రథమశ్రేణి 603 604 607.
ద్వితీయశ్రేణి లేదు.
తృతీయశ్రేణి 608.
601 602 606 నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి.

బోడగుంటగ్రామంలో ఇరువురి మరణం

రూలీల డెబ్బలాట ఫలితంగా

చల్లపల్లి, జూన్ 10

కృష్ణాజిల్లా దివితాలూకా మోపిదేవి శివారు బోడగుంటగ్రామ వ్యవసాయ కూలీలమధ్య ఈనెల 5 వ తేదీన డెబ్బలాట జరిగింది. ఫలితంగా ఉభయ పక్షాలకు చెందిన కొమ్ము చినవాగు భూషణం, తెళ్ళ అబ్రహాం అను వారిద్దరువు చనిపోయారు

జిల్లాపోలీసు అధికారులు గ్రామానికి వచ్చి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీళ్ళకూలిలో చాలాకాలంగా దొంగతనాలు చేస్తున్న 20 మంది దొంగలు గుంపుగా దీపాలపోలీసులు అరెస్టుచేశారు

హైవేస్ శాఖలో 600 పేస్ట్రీల తొలగింపు

శరసిస్తూ ఆంధ్ర హైవేస్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ తీర్మానం

విజయవాడ, జూన్ 11

ఆంధ్ర హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది కాసన సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు.

హైవేస్ పనివారల సమస్యలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి క్రింది తీర్మానాలు ఆమోదించారు.

2 వ పంచవర్ష ప్రణాళికకు ధన సేకరణ పేరుతో ఆంధ్ర రాష్ట్రంలో హైవేసుశాఖలో ప్రభుత్వం సుమారు 600 మంది పేస్ట్రీలను పనులనుండి తగ్గించడాన్ని ఈ సమావేశం నిరసిస్తూ ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొని పేస్ట్రీలకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతూ తీర్మానించింది.

పనివారికి ఇంక్రిమెంటు, ఇండ్ల అద్దె అలవెన్సులు సక్రమంగా చెల్లించకపోవడం సంవత్సరాల తరబడి సాగిపోతూనేవుంది. ఈ డిపార్టుమెంటు ఉద్యోగులు ప్రభుత్వ ఆజ్ఞలకు ఎంతమాత్రం విలువ ఇవ్వటం లేదు. అందువల్ల ప్రభుత్వం వెంటనే ఒక విచారణకమిటీని నియమించి, ఈ ప్రభుత్వ ఆజ్ఞలు ఎందువల్ల అమలు జరగటంలేదో విచారణ జరిపించి, అమలు జరుగకుండా అడ్డుపడుతున్న వారిపై తగుచర్య తీసుకోవాలని ఈ సమావేశం కోరుతోంది.

పక్కా క్వార్టర్లు పనివారి కుటుంబాల సహాయార్థం డెత్ బెనిఫిషియల్ స్కీమును యూనియన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది. ఈ స్కీము ప్రకారం యూనియన్ సభ్యులలో ఎవరైనా మరణించినపుడు మిగిలిన సభ్యులంతా తలొక రూపాయి చొప్పున చెల్లించి ఆ మొత్తాన్ని మరణించిన సభ్యుని యొక్క కుటుంబాని కివ్వటం జరుగుతుంది.

పంచాయితీ ఎన్నికల ఫలితాలు

మాచెర్ల, జూన్, 8

పల్నాడు తాలూకా ముటుకూరు గ్రామ పంచాయితీకి శ్రీయుతులు లింగా గోపయ్య, దొండపాటి వాసరయ్య, జిల్లెళ్ల వాసరయ్య, మాదాసు రాములు, బండి పిచ్చయ్య, వెంకటస్వామి (రి), మద్ది లక్ష్మయ్య, జేవరకొండ వీరయ్యగార్లు ఎన్నికయారు ఎన్నికలు మొన్న జరిగాయి.

పట్లపీడు

పట్లపీడు పంచాయితీబోర్డు ఎన్నికలు నిన్న జరిగాయి. శ్రీయుతులు రసుంజార్ మహమ్మద్ రహీముద్దీన్ సాహెబ్, చీరళ్ళ నాగిరెడ్డి, కొజ్జం పుల్లయ్య, దండము రాజగోపాలకృష్ణయ్య, బత్తుల హనుమయ్య (ఎర్రబాలెం), చింతమళ్ళ వెంకయ్య (రి), రాయంకుల వెంకయ్యగార్లు. వీరిలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులు నలుగురు ఉన్నారు (వి వి.)

తెనాలి మునిసిపల్ ఎన్నికలు

సిటిజన్సుఫ్రంటు అభ్యర్థుల జాబితా

తెనాలి, జూన్ 10

నిన్న సాయంత్రం 6 గంటలకు తెనాలి కాలేజి హాలులో సిటిజన్సు ఫ్రంటు సాధారణ సమావేశం శ్రీ నన్నపనేని వెంకట్రావుగారి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో శ్రీయుతులు నీలం రాఘవయ్య, వి. నాగభూషణంగార్లు అభ్యర్థులుగా కమిటీ ఎన్నుకోబడింది.

తెనాలి పట్టణ కమ్యూనిస్టు కమిటీ, ప్రజాసోషలిస్టుపార్టీ, ప్రజాపార్టీ, జనసంఘములు కలిసి మునిసిపలు ఎన్నికల్లో పోటీచేసేందుకు సుమారు 20 రోజులక్రిందట సిటిజన్సు ఫ్రంటును ఏర్పరిచారు. రాజకీయ విభేదాలతో నిమిత్తంలేకుండా, రానున్న మునిసిపల్ ఎన్నికలలో అభ్యర్థులను ఫ్రంటుతరపున నిలబెట్టుటకు తీర్మానించారు.

మున్సిపాల్టీలోని మొత్తం 28 వార్డులలో 32 స్థానాలున్నాయి. ఇప్పటికి 9 మంది పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. వీరిలో అయిదుగురు ఫ్రంటు అభ్యర్థులున్నారు మిగతా 23 స్థానాల్లోంచి 17 స్థానాలకు ఫ్రంటుతరపున ఈ క్రింది అభ్యర్థులు పోటీచేస్తున్నారు

శ్రీయుతులు రాచి హైమారావు (1 వ వార్డు), రాచి రామయ్య (2 వ వార్డు), రాచి అమ్మయ్య (3 వ వార్డు) కోగంటి నాగేశ్వరరావు (4 వ వార్డు) పేరశెట్టి పేరయ్య (6 వ వార్డు) శిఖాకొల్లు మహానందీశ్వరుడు (7 వ వార్డు) జాలాది వెంకటేశ్వర్లు (8 వ వార్డు) దామర్ల సుబ్బారావు (9 వ వార్డు) అవ్వారి వెంకటేశ్వర్లు (12 వ వార్డు) గోళ్ళపూడి ప్రభాకరావు (అప్పారావు) (14 వ వార్డు జనరల్), కుర్రా రత్తమ్మ (14 వ వార్డు - స్త్రీ), బచ్చు సుబ్బయ్య (16 వ వార్డు), సుంకర సీతారామరెడ్డి (20 వ వార్డు జనరల్) తోట అన్నపూర్ణమ్మ (20 వ వార్డు - స్త్రీ రిజర్వుడు), తెనాలి మ్యూచ్యువల్ (24 వ వార్డు), కుర్రా గోపయ్య (26 వ వార్డు), కడ్డం చినవీరయ్య (28 వ వార్డు).

హిందీ పరీక్షార్థులకు సూచనలు

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘం

విజయవాడ, జూన్ 12

ఆంధ్ర రాష్ట్ర హిందీప్రచార సంఘం కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు యిలా వ్రాస్తున్నారు.

ఈ సంవత్సరం ఆగస్టు 26 ఆదివారము ఈ సంఘం యాజమాన్యమున ఆంధ్రదేశమందంతట హిందీ పరీక్షలు ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషలకుజరుపబడును ఈపరీక్షలుసామాన్యముగా హైస్కూళ్ళలోనే జరుగుచుండును ఈ పరీక్షలకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరుతేదీ 22-6-56 అయినప్పటికిని, ప్రచారకులును, విద్యార్థులును ఆ తేదీవరకు వేచియుండక, ఈ లోపుగనే వీలయినంత వెంటనే దరఖాస్తులు రుసుముతోసహా ఈ కార్యాలయమునకు పంపినయెడల, పరీక్షలలో పరీక్షల నిర్వహణకు తోడ్పడినవారగుదురు.

జూన్ 22 వ తేదీ నుండి 29 వరకును విలంబ రుసుము ప్రాతిపదికన, మధ్యమ పరీక్షలకు జూలాయిగాలు చొప్పునను, రాష్ట్రభాషకు ఎనిమిది అణాల చొప్పున పరీక్షా రుసుముగాక, అదనముగా చెల్లించిన యెడల అట్టి దరఖాస్తులు అంగీకరింపబడును. అంతవరకును వేచియుండక, వెంట వెంటనే దరఖాస్తులను పంపగలరని ఆశించుచున్నాము.

పరీక్షార్థులు, ఈ సంఘము వారిచే అచ్చు వేయబడిన దరఖాస్తు ఫారములనే ఉపయోగించవలసినదిగా విన్నవించుచున్నాము.

గమనిక

9 వ తేదీ 'విశాలాంధ్ర' పత్రిక 3 వ పేజీలో, ఆదోని మున్సిపాల్టీకి సంబంధించిన వార్తలో జిన్నా నరసప్పకు బదులు జిన్నా నంగప్ప అని, ఇదేవిధంగా ఖండప్ప అనుటకుబదులు బండప్ప అని అచ్చుతప్పులు దొర్లాయి. పాఠకులు వీటిని గమనించాలని [ప్రార్థన.—సం]

సభలు సమావేశాలు

గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా కమ్యూనిస్టుకమిటీ సర్వసభ్యసమావేశం యీనెల 14 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు పసీదం గ్రామంలో జరుగుతుంది పార్టీ సభ్యులు, కౌండిడేటు సభ్యులు అందరు తప్పక హాజరు కావాలని శ్రీ పుతుంబాక వెంకటపతి గారు వ్రాస్తున్నారు.

ఖమ్మంలో మజ్దూర్ సభ కార్యకర్తల దౌర్జన్యం

ఖమ్మం, జూన్ 10

ఖమ్మం పట్టణంలో మజ్దూర్‌సభ నాయకుడు కవిరాజ మూర్తి అను చరులు కొందరు నిన్నరాత్రి మూకగా యలమ్ముకొనిజీవించే పీర మహమ్మద్ అను ముస్లింను ఇంట్లోంచిలాగి బాదినట్లు ఇచ్చట చెల్లడైంది.

9 వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో గులాంద స్తగిరి, ఆకుమడుపుల కిష్టయ్య, మేస్త్రీ చంద్రం, రెడ్డి లక్ష్మయ్య మరికొందరు తనను ఇంటిలోనుంచి బజారులోకి లాగి బాదినట్లు శ్రీ పీరు సాహెబుగారు ఇవాళ పోలీసులకు రిపోర్టుచేశారు.

మజ్దూర్‌సభా కార్యకర్తలుగా చలామణీ అవుతూ కొందరు ఇటీవల తమ అభిప్రాయాలను వ్యతిరేకించే వారిని కొట్టటం వృత్తిగా పెట్టుకొని జరిపిన ఘటనలు కొన్ని వెల్లడయాయి ఈ ఘటనలను గురించి పోలీసులకు తెలిసివున్నా పట్టించుకోని ఫలితంగానే పట్టణంలో దౌర్జన్యచర్యలు అధికమౌతున్నట్లు ఇచ్చట భావించబడుతోంది.

విజయవాడ ప్ర. సో. పార్టీ కార్యదర్శిపై దౌర్జన్యం

వెంటనే విచారించాలని విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 12

విజయవాడపట్టణ ప్రజాసోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పి. కొండలరావుగారు యిలా వ్రాస్తున్నారు.

ఈ ఉదయం 6 గంటలవేళ నిద్రమంచంపైనున్న శ్రీ పిశాపురపు కృష్ణమూర్తి (పట్టణ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి) గారిని ఎవరో ఒక వ్యక్తి నిద్రనుండిలేపి "మన వాళ్ళు రమ్మనమంటున్నారంటూ వెంట పెట్టుకుని మార్కెట్ దగ్గరకు తీసుకు పోయాడు.

అక్కడ కాంగ్రెసు వాదులు శ్రీయుతులు వాంద్రాని పోతన్న, పోతిని సన్యాసిరావు, వాదరి (కాంట్రాక్టు ఆఫీసులో గుమాస్తా) గార్లు శ్రీకృష్ణమూర్తిగారిని చుట్టుముట్టి "మీరు హాకర్సు యూనియన్‌ను అర్గనైజు చేసే వ్యక్తులుటరా" అంటూ నోటికివచ్చినట్లు అసభ్యంగా తిట్టి బలంకొద్దీ కొట్టారు. నలుగురూ పోకవగానే వెళ్ళిపోయారు. ఈదౌర్జన్యాన్ని గురించి పోలీసులకు రిపోర్టుచేసినప్పటికి వారు ఎట్టి చర్యా తీసుకోలేదు. పై అధికారులు వెంటనే విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

నెత్తిమోపు కట్టెలకు నిర్బంధపు పన్ను

మైలవరం జమీందారు దౌర్జన్యం

ఎర్రుపాలెం, జూన్ 11

ఖమ్మంజిల్లా మధిర తాలూకా జమలాపురం రేంజి ఫారెస్టునుంచి నెత్తిమోపు పుల్లలపైన మోపుకు 0-12-0 చొప్పున నిర్బంధంగా మైలవరం జమీందారుగారు వసూలు చేస్తున్న ఉదంతం ఇప్పటికి తెలియవచ్చింది.

ఫారెస్టునుంచి పొయిలోకి పుల్లలు తీసుకెళ్ళే వారిదగ్గర మోపుకు 0-2-0 వసూలు చేయుచుని హైద్రాబాదు ప్రభుత్వం క్రింది ఉద్యోగులకు తాఖీదులు పంపింది. కాని క్రింది ఉద్యోగులు మోపుకు రెండణాలు వసూలు చేస్తున్నారేకాని చీట్లు ఇవ్వటంలేదు. తత్ఫలితంగా ఈ అడవిని ఆనుకొనే తనకు అడవివున్న మైలవరం జమీందారు తన అడవిలోనని చెప్పి మోపుకు 0-12.0 చొప్పున నిర్బంధంగావసూలుచేస్తున్నాడు అందుచేత వసూలుచేసిన రుసుముకు చీటీ ఇచ్చేటట్లు హైద్రాబాదు ప్రభుత్వం క్రింది ఉద్యోగులకు కట్టడిచేయాలని ఇచ్చట ప్రజలు కోరుతున్నారు

పార్టీ నిధికి నూతన వధూవరుల కౌన్కాం

జొన్నపాడు, జూన్ 10

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా జొన్నపాడు గ్రామంలో జరిగిన శ్రీ పరమేశ్వరరెడ్డి, శ్రీమతి పుట్టలమ్మగార్ల వివాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ నిధికి రు 25/- లు విరాళం యిచ్చారు.

పండూరు గ్రామ చెరువు నీటి తగాయిదా

పండూరు, జూన్ 10

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకా పండూరు 12 వందల ఎకరాలఆయకట్టుగల గ్రామం. ఈ భూములకు పంట చెరువు నీరే ఆధారం ఈ చెరువు విస్తీర్ణం 180 ఎకరాలు అనేక సంవత్సరాలనుంచీ, ఈ చెరువు ఎట్టి మరామత్తులేక మేట వేస్తూనే వుంది. మేటవేయడంవల్ల చెరువులోని నీరు అతి స్వల్పంగా నిలవ అవుతూ కొద్దికాలమే వుంటుంది. ఇట్టిపరిస్థితులలో పంట చెరువు నీరును కొందరు నోటి బూకరింపుగల భూస్వాములు అనాదినిద్ధంగా వస్తున్న నీటివంతు యేర్పాటుకు విరుద్ధంగా, అక్రమంగా, తమ భూములకు ముందు తరలించుకు పోతున్నారు. ఇందువల్ల చెరువును ఆనుకునివున్న ముందుభూములకు నీరు అందకుండా పోతోంది. పేదరైతులు, అమాయకులు తమ పొలాలను తడుపుకొనలేకపోతూ విశేషనష్టానికి గురిఅవుతున్నారు. ఈ అన్యాయాన్ని సరిదిద్ది, పూర్వంనుంచీ వస్తున్న నీటివంతు జాబితాప్రకారం, రికార్డుగా పంట చెరువునీటిని పొలాలకు అందించాలని గ్రామంలోని యాభయ్యంది రైతులు ఎస్టేట్సు మేనేజరుకు మహజరు పంపారు.

రైతుల మహజరును పరిశీలించడానికి మొన్న ఉదయం అసిస్టెంటు మేనేజరు పండూరు గ్రామానికి వచ్చారు.

అనాదిసిద్ధంగా వస్తున్న నీటివంతు జాబితా ప్రకారమే తమ భూములను తడుపుకోనీయాలనీ, నీటి వంతును ఎవరూ దుర్వినియోగం చేయకుండా, ముందు తరలించుకు పోకుండా ప్రభుత్వం ఒక వాచరును నియమించాలని రైతులు అభ్యర్థించారు. తప్పక రికార్డు ప్రకారం నీటి వంతులను ఏర్పాటు చేసి దానిని అమలు పరిచేందుకు ఒక వాచరును నియమించేటట్టు చూడగలనని ఎస్టేట్సు అసిస్టెంటు మేనేజరు రైతాంగానికి హామీ యిచ్చారు. "నీటి వంతు జాబితా" నకలు ప్రతిని తమ కీయవలసినదిగా రైతులకు తెలియగా గ్రామరైతులు జారి కా నకలు ప్రతిని యిచ్చారు.

జీతాలు అందక నాగార్జున సాగర్ పనివారల ఇక్కట్లు

వెంటనే జీతాలు చెల్లించాలని హెచ్చరిక

మాచెర్ల, జూన్ 10

నాగార్జున సాగర్ ప్రాజెక్టు తూర్పు వైపున పనులలో నున్న మేస్త్రీలకు, తదితరులకు వాటాలు మాసాలనుండి జీతాలు అందుటలేదు. అందువల్ల అనేకులు అప్పులకులోనై, అవి దొరకక సాహాయిదుమలు పడుతూన్నారు. ఈనెల 8 వ తేదీన వర్కు ఛార్జి ఎస్టాబ్లిష్‌మెంటు మేస్త్రీలు, క్లర్కులు, డ్రైవర్లు తదితరులు 70 మంది శ్రీ కర్నూలపు కోటయ్యగారి అధ్యక్షతన సమావేశమయ్యారు.

చర్చల అనంతరం ఏ నెల జీతాలు ఆ నెల 4, 5 తేదీలలో అందజేయాలనీ, వారాంతపు సెలవులు యివ్వాలనీ, ఎస్టాబ్లిష్‌మెంటు పనివారి ఉద్యోగాల భాయీ చేయాలనీ, రాకపోకలకు లారీలు సరఫరా చేయాలనీ, ఇంటి అద్దె అలవెన్సులు ఇచ్చేట్టు చూడాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు.

పై కోర్కెలను వివరిస్తూ చీఫ్ ఇంజనీరుకు మెమొరాండం సమర్పించారు.

ప్రాజెక్టు కుడివైపున పనులలో నున్నవారందరికి వెంటనే జీతాలు యివ్వకపోతే యేర్పడే అశాంతి వాతావరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని హెచ్చరిస్తూ మరో తీర్మానం చేశారు.

కడప తాలూకాలో రైతాంగం దుస్థితి

అప్పుల నిర్బంధపసూళ్లు ఆపుచేయించాలని అభ్యర్థన

కడప, జూన్ 10

కడప తాలూకాలోని రైతాంగం కరువుకాలంలో ప్రభుత్వంవద్దనుంచి తెచ్చిన అప్పులకంతులన్నీ ఒకేమారు చెల్లించాలని ప్రభుత్వోద్యోగులు గ్రామాలపై విరుచుకుపడుతున్నారు. ఈ ఏడు వాతావరణం బాగున్నందున పైర్లు కొంత నయంగానే పండాయి కాని దురదృష్టవశాత్తు పంట చేతుల్లోకివచ్చి అమ్మబోయేసరికి పరుపు, ఎర్రగడ్డల ధరలు విపరీతంగా పడిపోయాయి.

ఒకవైపు వడ్డీవ్యాపారులు, మరొకవైపు ప్రభుత్వోద్యోగులు అప్పులు చెల్లించితీరాలని పట్టుపట్టడంతో వారి నిర్బంధాలకు తట్టుకోలేక పుప్పరపల్లె, పాలంపల్లె, ఆలంఖాన్‌పల్లె తదితర అనేక గ్రామాల రైతాంగం స్వగ్రామాలు వదలి కడప పట్టణంలో తలదాచుకోవలసిన దుస్థితి యేర్పడిందన్న కొంతమొత్తం ముట్టచెప్పిన రైతాంగానికి వచ్చే సంవత్సరం వరకూ గడువు యివ్వాలని కోరుతూ కడప జిల్లా రైతుసంఘం అధ్యక్షులు, శ్రీ వై. ఈశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు జి. పెద్దారెడ్డి, ఎస్. నాగిరెడ్డిగార్లు కడప జిల్లా కలెక్టరుగారికి 7-6-56 తేదీన ఒక మెమొరాండం సమర్పించారు.

విల్లి విల్‌సన్ చెప్పుచున్నది

ప్రతీదానికీ ఒక హద్దు ఉన్నది.

ఒక కలముపయోగిత హద్దు దాటవరకు అది తనలో సీసుకొనగలిగే సిరాకొలతపైని మరియు అ సిరాను యిమిడుచుకొని దానితో వ్రాయగలిగే కాలపరిమితిపై తీర్మానించబడును.



గనుక మీడ కలమును ఖరీదు చేయునప్పుడు అధిక సిరాను పట్టగల కలమునే ఎంచుకొనుడు. అదే విల్‌సన్!

లభించే వివరములు
డ్రాపర్ పిల్లర్
సెల్ఫ్ పిల్లర్
వేకోఫిల్ మరియు
ఎయిరోఫిల్
ధరలు. రు 3 ఆ 12 మొదలు రు 15 లు వరకు.

విల్‌సన్ కలములు

భారత దేశాన్కి సోల్ డిస్ట్రిబ్యూటర్సు
కిరాన్ అండ్ కంపని, లిమిటెడ్
73-75 విప్సీ వాల్ జవేరీ బజారు సమీపము
బొంబాయి - 2

బ్రాంచీలు: కలకత్తా, మదరాసు.

W I TEL.

విల్‌సన్ కలములకు ఎల్లప్పుడూ విల్‌సన్ పిరాసే వాడండి!

వెలువడింది!

బాలవాచకం

కూర్పు చిరంజీవి

★

ముద్దులొలుకు బొమ్మలతో
పలురంగులలో ముద్రించబడిన

అక్షరమాల

1/4 క్రౌన్ 20 పేజీలు
ప్రతులకు:
వెల: సాధారణప్రతి 0-6-0, మేలుప్రతి 0-8-0

విశాలాంధ్ర ప్రచురణాలయం
బడింగ్‌పేటలు, విజయవాడ-2

రేడియో

జూన్ 14 గురు॥

విజయవాడ (357.1 మీటర్లలో) ఉదయం: 6-50 స్వాగతము, 6-55 ప్రసారవిశేషాలు; 7-0 తెలుగున వార్తలు, 7-15 శుభాశాము, 7-30 మద్రాసు వలె; 8-0 ఆంగ్లమున వార్తలు, 1-0 మద్రాసు ఎ వలె, 1-30 ఫిల్మ్‌సంగీతం, 1-40 హిందీలోవార్తలు 1-50 తెలుగున వార్తలు 2-0 గీతమంజరి; 2-10 హిం-కార్యక్రమం 5-30 వీణ, 5-45 సంగీతశిక్షణ, 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగున వార్తలు, 7-15 గీతావళి ఎస్. వి. గోవిందాచార్యులు; 7-30 భారతదేశంపై బౌద్ధ సంస్కృతి ప్రభావము, 7-45 వీణ, 8-0 ఆంధ్రదేశపుజానపద గీతాలు, 8-15 కృతులు, 8 30 వాద్య బృందము, 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 గీతావళి, 9-30 సంకీర్తనం, 10-30 సమాప్తి.

మద్రాసు బి. (211.3 మీటర్లలో) ఉదయం: 6-50 స్వాగతము, 7-0 తెలుగున వార్తలు, 7-15 ఉదయగానము, 7-30 కృతులు, 8-0 ఆంగ్లమున వార్తలు, 12-0 కార్మికులకు, 12-30 వీణ, 1-0 గీతమాలిక, 1-30 ఆంగ్లమునవార్తలు 1-40 గానమంజరి, 1-50 తెలుగున వార్తలు 2-0 ఆకాశవాణి; 2-10 హిం-కార్యక్రమం 5-30 నాదస్వరం, 5-50 స్థానికప్రకటనలు; 6-0 ఆంగ్లమున వార్తలు 6-5 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగున వార్తలు, 7-30 భా. తదేశంపైబౌద్ధ సంస్కృతి ప్రభావము ప్రసంగం, 7-45 సంధ్యాగానం, 9-0 ఆంగ్లమున వార్తలు, 9-30 శబ్దచిత్రం(రికార్డు) 10-0 కోరినపాటలు, 10-30 సమాప్తి.

హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయం 6-50 సుప్రభాత్; 7-0 తెలుగున వార్తలు; 7-15 కార్య॥ వివరణ; 7-45 కన్నడ వార్తలు; 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 హిందీలో వార్తలు 8-30 భజన్; 8-45 భజన్, గీత్, 12-30 సుగమ్‌సంగీత్; 12-50 మరాటీ వార్తలు 1-0 స్త్రీ సంసార్, (హిందీ, ఉర్దూ) 1-45 వీణువు, 1-50 తెలుగున వార్తలు 5-30 గీతావళి, 5-40 స్థానికప్రకటనలు, 5-45 సంగీత్ పాఠంత్ 6-0 శాస్త్రీయసంగీత్, 6-15 తబ్లా, 6-30 గ్రామసీమ; 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామసీమ 7-30 ప్రసంగము; 7-50 వి. ఆర్. ధనం, 8-30 ప్రసార్‌గీత్, 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు 9-30 వి. ఆర్ ధనం, 10-0 తబ్లా, 10-15 భజాల్, 10-30 సమాప్తి

నైజాముకు స్వంతంగా సాయుధపోలీసు బలగం

స్థానిక అడ్వొకేట్ అక్షేపణ: మేజిస్ట్రేటు కోర్టులో కేసుదాఖలు

హైద్రాబాద్, జూన్ 11

హైద్రాబాద్ రాజప్రముఖ్ స్వంతంకోసం సాయుధ బలగాన్ని తుంచుకోవడం పట్ల ఆక్షేపణ తెలియజేస్తూ స్థానిక అడ్వొకేట్ శ్రీ బి జి కేస్కర్ తమనం మేజిస్ట్రేటు కోర్టులో కేసు దాఖలుచేశారు

మేజిస్ట్రేట్ ఈ కేసును రిజిస్టరు చేసుకొంటూ అందుకు సంబంధించిన రుజువుపత్రాలను కోర్టుముందు హాజరు పెట్టవలసిందిగా కోరారు

శ్రీ కేస్కర్ దాఖలుచేసిన ఒక రుజువుపత్రంలో, నైజాముకు స్వంత సాయుధ పోలీసుబలగం వెయ్యిమంది కరకు వున్నారని, రుజల్ లాడర్లు, బ్రీచ్‌లాడర్లు, నిషిద్ధమైన రైఫిళ్ళు వారికి ఇవ్వబడ్డాయని పేర్కొన్నారు నగరమంతటా నైజాముకుగల ప్రయివేట్ ఎస్టేట్లలో సాయుధ పోలీసుల తిరుగుతున్నారనీ వారు సర్ఫ్-ఇ-ఖాస్‌లో కేరాలను దస్యాప్తు జరిపి శిక్షలు విధించిన సందర్భాలుకూడా వున్నాయని చెప్పారు.

రద్దు చేయబడిన "మైత్రం పట్టన్" లోని అరబ్ సైనికులనుండి ఈ సిబ్బందిని ఏరుకొన్నారని ఆ రుజువు పత్రంలో పేర్కొన్నారు. 'మైత్రం పట్టన్' శోగడ నైజాం స్వంత మిలిటరీగా వుండేదనీ, ఆ పటాలంలోని వారు నైజాముకు నమ్మినబంట్లుగా వ్యవహరించేవారనీ తెలియజేశారు

ప్రభుత్వం కళ్ళెదుట మిలిటరీ పద్ధతులలో భారతీయ వ్యతిరేక జనాభాను తయారు చేస్తున్నారని శ్రీ కేస్కర్ చెప్పారు. చట్టబద్ధంకాని ఈ సంస్థ భారత వ్యతిరేక మెజారిటీ దేశానికి పంచమాంగదళంగా తోడ్పడుతుందన్నారు.

మహారాష్ట్ర సత్యాగ్రహం

పోలీసుల లారీ చార్జి

బొంబాయి, జూన్ 11

సంయుక్త మహారాష్ట్ర సత్యాగ్రహాన్ని చూడ్డానికి చేరిన జనసమూహానికి పోలీసులకూ నేడు బొంబాయిలో రెండుచోట్ల ఘర్షణ జరిగింది

మధ్యబొంబాయిలోని షేత్వాడీలో జనాన్ని చెదరగొట్టడం కోసం ఒక పోలీసు అధికారి రివాల్వరు పేల్చాడు.

అక్కడికి కొంచెం దూరాన గల గోల్ పీఠాత చేరిన అయిదువేలమంది జనసమూహంమీద పోలీసులు లాఠీలు ప్రయోగించారు.

అయితే ఈ సంఘటనలవల్ల ఎవరికీ గాయాలు తగలలేదనీ కాల్చుటవ్వడంవల్ల కొందరు పోలీసులకు దెబ్బలు తగిలాయనీ పోలీసు అధికారు లంటున్నారు.

పోలీసులు మొత్తం 161 మందిని అరెస్టుచేశారు. ఇందులో 160 మంది సంయుక్త మహారాష్ట్ర సత్యాగ్రహులు. ఒకరిని రాళ్ళుపుచ్చినందుకు అరెస్టు చేశారు.

కోడ్లనిండా జనసమూహంచేరడం వల్ల కొన్ని ప్రాంతాలలో రాకపోకలు కొంతవరకు స్తంభించాయి. కాగా అరగంటలో పరిస్థితులు చక్కబడ్డాయి

సైప్రస్ సమస్య

ఈడెన్ ప్రకటనపై లేబర్ పార్టీ నాయకుని విమర్శ

మాంచెస్టర్, జూన్ 10

ఆర్చిబిషప్ మకారియోస్‌తో బ్రిటన్ సంప్రతింపులు ప్రారంభించని పక్షంలో, సైప్రస్ సమస్య పరిష్కారానికి అట్లాంటిక్ కూటమి సహాయాన్ని బ్రిటన్ కోరాలని లేబర్ పార్టీ నాయకుడు గెయిట్‌స్కెల్ అన్నారు.

ఒక లేబర్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదిరోజుల క్రితం సైప్రస్‌ను గురించి బ్రిటిష్ ప్రధాని ఈడెన్ చెప్పినమాటలు చాలా ప్రమాదకరంగా వున్నవన్నారు "మన నూనె బావులు గురించి ఈడెన్ ప్రస్తావించారు. ఇది చాలా చిత్రమైన మాట నూనె బావులు ఎటువైపులో వుంటే వారికే అవుతాయి. మనతో ఇతరులకు కూడా అందులో వాటా వుంది" అని గెయిట్ స్కెల్ అన్నారు.

"బహుశా మరొక రాజ్యం దురాక్రమణచేస్తుందని ప్రధాని భావిస్తూ వుండవచ్చు అలా అయితే అది మన ఒక్కరిసమస్య మాత్రమే కాదు. మధ్యప్రాచ్యంలోని నూనె కోసం సైప్రస్‌లో స్థావరం అవసరమని భావిస్తే, అది అట్లాంటిక్ కూటమి అంతటిసమస్యే అవుతుంది" అని అన్నారు.

లండన్, జూన్ 11

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అజాతశత్రుత్వంనుంచి త్వరగా కోలుకోవాలని కాంక్షిస్తూ, సోవియట్ నాయకులు సందేశం పంపినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

ఢిల్లీనుండి భారత రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కూడా ఐసెన్‌హోవర్‌కు స్వస్థత చేకూరాలని ఆశిస్తూ సందేశం పంపారు.

మధ్యప్రాచ్యంలో రష్యాకి లాభాపేక్ష ఏమీలేదు

ప్రావ్దాలో యెమెన్ రాకుమారుని వ్యాసం

లండన్, జూన్ 11

మధ్యప్రాచ్యంలో కాని, సమీప ప్రాచ్యంలో కాని సోవియట్ యూనియన్‌కి లాభాపేక్షలూ, ప్రత్యేక సౌకర్యవాంఛలూ ఏమీ లేవని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నేడొక ప్రత్యేక వ్యాసంలో పేర్కొంది.

ఈ వ్యాస భాగాలను సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రసారం చేసింది.

ఇప్పుడు సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న యెమెన్ రాకుమారుడూ రాజ్యానికి ఉత్తరాధికారీ అయిన అమీర్ సైఫుల్ ఇస్లాం మహమ్మద్ అల్ బాదా తన వ్యాసాన్ని రాశారు. సోవియట్ ప్రభుత్వ ఆహ్వానంపై ఆయన ఇక్కడ మూడు వారాలపాటు పర్యటిస్తారు. ఆయన ప్రావ్దాలో రాసిన వ్యాసంలో ఇలా వుంది

సమీప ప్రాచ్యదేశాలను ఆక్రమించాలనికాని, అక్కడి సహజ సంపదను కొల్లగొట్టాలనికాని సోవియట్ యూనియన్ తలపోయడం లేదు.

అరబ్ రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో విదేశీయుల జోక్యం అవసరే లేకుండా స్వతంత్ర జాతీయ విధానాన్ని అనుసరించడంకోసం ఈజిప్ట్, సౌదీఅరేబియా, సిరియా, యెమెన్లు సాగిస్తున్న పోరాటంలో సోవియట్ యూనియన్ యెమెన్‌కు నమ్మిన నేస్తంగా వుంది.

పశ్చిమ జర్మనీ పరిశ్రమల్లో భారతీయులకు తరిఫీదు

బాన్, జూన్ 11

ద్వితీయ ప్రణాళికాకాలంలో భారతీయులకు పశ్చిమ జర్మనీ పరిశ్రమల్లో అధికారికమైన తరిఫీదు ఇప్పించాలని కామనిస్తున్నట్లు ఇక్కడ భారత రాయబార కార్యాలయోద్యోగి ఒకరు వెల్లడించారు.

పశ్చిమ జర్మనీ ఉక్కుపరిశ్రమలోనూ రసాయన పరిశ్రమలోనూ ప్రస్తుతం నాలుగైదు వందలమంది భారతీయులు తరిఫీదు పొందుతున్నారు. ఇక్కడ పాంకేతిక కళాశాలల్లోకూడా కొంతమంది భారతీయ విద్యార్థులున్నారు.

ఇక్కడ తరిఫీదు ముగిసినతర్వాత వారికి భారతదేశంలో ఉద్యోగాలు కల్పించడం ఒక సమస్యగా వున్నందున వీరిసంఖ్య ఇంత తక్కువగా వుంది. కాని ద్వితీయ ప్రణాళికాకాలంలో పరిశ్రమలు బాగా పెరుగుతాయి కనక ఉద్యోగావకాశాలు ఎక్కువ అవుతాయి.

తరిఫీదు పొందేవారి సంఖ్యను పెంచే విషయంలో ఇంతవరకు పశ్చిమ జర్మనీ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపలేదు అని రాయబార కార్యాలయోద్యోగి అంటున్నారు.

రాయలసీమ ప్రయోజనాలు

నిర్లక్ష్యం చేయబడవని కేంద్ర మంత్రి శ్రీ దాతార్ హామీ

కడప, జూన్ 11

రాయలసీమ ప్రయోజనాలు ఎప్పటికీ నిర్లక్ష్యం చేయబడవని కేంద్ర మంత్రి శ్రీ దాతార్ ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. శ్రీ దాతార్ ఇప్పుడు ఆంధ్ర పర్యటనలో వున్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు ఆయనకు గత శనివారం ఒక వినతిపత్రం సమర్పించారు. వెనకబడిన రాయలసీమకు కాయకల్పలా తోడ్పడాలని అందులో కోరారు.

శ్రీ దాతార్ సమాధానం ఇస్తూ రాయలసీమ నేటికీ అభివృద్ధిపొందకపోవడం విషయం తాను గుర్తిస్తున్నానని చెప్పారు ఈ ప్రాంతం అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు.

బళ్లారి సమస్యపై ఆందోళన చేయవద్దని సలహా ఇచ్చారు. ఆ సమస్యను గురించి అన్నివిధాల ఆలోచించిన తరువాతనే ప్రభుత్వం ఒక నిర్ణయం చేసిందన్నారు. రాయలసీమ ప్రాంతానికి తుంగభద్ర జలాలు ఎక్కువగా అందేట్లు చూస్తామన్నారు.

విద్యాశాఖ డైరెక్టరు హైద్రాబాద్ పయనం

ఆంధ్ర ఉద్యోగుల బిడ్డల విద్యా సౌకర్యాల పరిశీలనకు

కర్నూలు, జూన్ 11

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ తరువాత హైద్రాబాద్‌కు తరలే ఆంధ్ర ఉద్యోగుల బిడ్డలకు అక్కడ లభ్యం కాగల విద్యా సౌకర్యాలను అంచనా వేసే నిమిత్తం ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి ఎస్. రెడ్డిగారు జూన్ 15వ తేదీన హైద్రాబాద్ వెళ్ళుతారని నేడిక్కడ అధికారిక్యా తెలిసింది

రాజ్యసభ సమావేశం

జూలై 30 న ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 11

రాజ్యసభ సమావేశాలు జూలై 30 వ తేదీన ప్రారంభమై, సెప్టెంబరు 7 వరకు జరుగుతాయి.

కడప కర్నూల్ కాలువ జూన్ 30 న తెరుస్తారట

కర్నూలు, జూన్ 11

అభివృద్ధి పనులు సాగించేందుకై కడప - కర్నూలు గత సంవత్సరం డిసెంబరు నెలలో మూసివేయబడింది దీన్ని జూన్ 15వ తేదీన తెరవవలసివుంది కాని జూన్ 30 వ తేదీవరకు గడువు పొడిగించారు.

ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనుల దృష్ట్యా కాలవకు నీళ్లువదలే గడువు 15 రోజులకు పొడిగించబడింది.

తటస్థదేశాల విషయంలో అమెరికానాయకులధోరణి

పరస్పరవిరుద్ధంగావున్నట్లుపత్రికలవ్యాఖ్య

న్యూయార్క్, జూన్ 11

తటస్థ దేశాల విషయంలో అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, ఉపాధ్యక్షుడు నిక్సన్, విదేశాంగమంత్రి డల్లెస్ కొద్ది రోజుల వ్యవధిలోనే పరస్పర విరుద్ధాభిప్రాయాలను వెలిబుచ్చిన విషయాన్ని అమెరికా పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

తటస్థ విధానంమీద అమెరికా వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియపరచాలని భారత ప్రభుత్వం ఈ వారంలోనే కోరవచ్చునని, కాగా ఇది ఏ హోదాలో జరుగుతుందో మాత్రం తెలియదనీ న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్రాసింది.

నిన్న అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ అయోవాలో ప్రసంగిస్తూ తటస్థ విధానానికి కాలదోషం పడుతున్నదనీ, చాలా ప్రత్యేక పరిస్థితులలో తప్ప ఆ విధానం నీతిబాహ్యమూ దూరదృష్టి రహితమూ కాగలదనీ అన్నారు

"ఇతరులు ఏలాపోతే మాకేం అనుకోవడంలోనే తమ భద్రత వుందని నటించే" తటస్థ దేశాలకు ఆ సూత్రం ఎంత అనర్థదాయకమో అమెరికా 42 దేశాలతో చేసుకొన్న సైనికమైత్రీ ద్వారా నిరూపించిందని కూడా డల్లెస్ అన్నారు.

డల్లెస్ అన్న ఈ మాటలకు అర్థం ఏమిటో వివరించవలసిందిగా భారత ప్రభుత్వం కోరవచ్చునని న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది.

మొన్న గురువారంనాడు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ డల్లెస్‌తో ప్రసంగించిన తర్వాత అంతకు తొలి రోజున తటస్థవిధానాన్ని గురించి తాను చేసిన వ్యాఖ్యలను వివరిస్తూ ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన అనంతరం డల్లెస్ ఇలా ప్రసంగించడం ఇక్కడ రాజకీయ వర్గాలను దిగ్భ్రాంతుల్ని చేసిందని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది

భారతరాయబారి శ్రీ జి. ఎల్ మెహతా రేపు డల్లెస్‌ను కలుసుకోవాలని కార్యక్రమం పేరుకొన్నారు. కాని ఈ కార్యక్రమం డల్లెస్ అయోవా ప్రసంగానికి ముందే నిర్ణయమైంది.

మొన్న బుధవారం అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ శాంతిస్థాపనకోసం అమెరికా కొన్నిదేశాల ప్రత్యేక వైఖరులను దృష్టిలో వుంచుకొనవలసి వస్తుందన్నాయి అమెరికా 150 సంవత్సరాలపాటుతటస్థంగావుందన్నారు. కొన్నిదేశాలు తటస్థంగా వున్నాయంటే అవి మంచికీ చెడుకూ మధ్యవైచిత్యానికీ అనాచిత్యానికీ మధ్య తటస్థంగా వున్నాయని అర్థంకాదు. సైనిక సంబంధాల విషయంలోనే వారు తటస్థత అనే పదాన్ని వాడుతున్నారు. దీనివల్ల అమెరికాలాంటి దేశానికి ఎల్లప్పుడూ నష్టమే వాటిల్లుతుందని అనుకొనవలసిన పనిలేదు అని ఐసెన్‌హోవర్ అన్నారు.

ఐసెన్‌హోవర్ చేసిన ఈ ప్రకటనను అమెరికా పత్రికలు ప్రచురిస్తూ భారత దేశంమీదా, ఇతర తటస్థదేశాలమీదా అమెరికా కాంగ్రెసుచేసిన విమర్శకు ఇది జవాబు అని వ్యాఖ్యానించాయి.

ఆ మర్నాడు ఐసెన్‌హోవర్ కార్యాలయంనుంచి ఈ ప్రకటనకు వివరణ వెలువడింది. ఆ వివరణలో ప్రధానాంశాలు ఇవి.

ప్రస్తుతం అమెరికాకు 42 దేశాలతో వున్న సైనిక సంఘాల ప్రస్తుతి దశలో ఐ. రా. సం. ప్రణాళికపరిధిలో ప్రపంచ శాంతిధ్రువాలు కాపాడ్డానికి ఉత్తమమార్గం అని అమెరికా విశ్వసిస్తోంది. రాజకీయ తాటస్థ్యాన్ని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో సమర్థించవచ్చును. కాని ఇతర దేశాలు రేపు పోతే మాకేం అన్న వైఖరిని తులం వింపే హక్కు ఏ దేశానికీ లేదు.

ఈ వివరణ వెలువడ్డానికి కొంచెం ముందు ఉపాధ్యక్షుడు నిక్సన్ ఒకచోట ప్రసంగిస్తూ తటస్థ దేశాలు తమ ఆర్థికాభివృద్ధికి వ్యవధిని కోరుతున్నాయనీ ఆ దేశాలను వెదిరించి పశ్చిమదేశాల సైనిక కూటాలలోకి లాగడమూ సాధ్యంకాదు, వాటిని చాలర్లతో కొనడమూ సాధ్యంకాదనీ చెప్పారు.

ఆస్పత్రిలో ఐసెన్‌హోవర్ కార్యాలయం

వాషింగ్టన్, జూన్ 11

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ చికిత్సపొందుతున్న ఆస్పత్రిలో ఒక తాత్కాలిక "వైట్ హౌస్"ని (అధ్యక్షుని కార్యాలయం) నెలకొల్పుతున్నారు.

ఐసెన్‌హోవర్ ప్రధాన సహాయకుడు షెర్మాన్ ఆడంతో సహా ఆయన సలహాదారులందరూ ఈ తాత్కాలిక వైట్‌హౌస్‌కు చేరుకొంటున్నారు అధ్యక్షుడు ఆస్పత్రినుంచి వైటపడే వరకూ ఈ కార్యాలయం ఇక్కడే వుంటుంది. ఈయన బహుశా ఇంకా రెండు వారాలపాటు ఆస్పత్రిలోనే వుండవలసి వస్తుందని, ఐసెన్‌హోవర్ ప్రెస్ కార్యదర్శి జేమ్స్ హాగర్టీ నిన్నరాత్రి చెప్పారు

అసలు వైట్ హౌస్‌లో చేసే నిర్ణయాలను ఇప్పుడీ తాత్కాలిక వైట్‌హౌస్‌లోనే చేస్తారు. ఈ వారాంతంలో ఐసెన్‌హోవర్ ఆస్పత్రిలోనే మంత్రివర్గ సమావేశం జరుపుతారు.

అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలకు అమెరికన్ సోషలిస్టుపార్టీ "ప్రచారంకోసం" పోటీ పెడుతున్నది.

రష్యా కొత్తవిధానాలు ప్రమాదకరమట

అడెనోవర్ ఆందోళన

కాన్స్టిటూట్, జూన్ 11

రష్యా అనుసరిస్తున్న కూతన ఎత్తుగడలు ఇదివరకటి దురాక్రమణ ప్రవర్తనకన్నా ప్రమాదకరమైనవని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అడెనోవర్ నేడిక్కడ ఆరోపించారు.

యేల్ యూనివర్శిటీ విద్యార్థుల సభలో ఆయనమాట్లాడుతూ, ప్రజలందరిలో పుట్టిన శాంతిపిపాసను ఆధారం చేసుకొనిరష్యన్లు ఎత్తుగడలు వేస్తున్నారని అందుచేత అవి ప్రమాదకరమైనవని అన్నారు. బోల్షివిక్ లక్ష్యాలను సాధించడానికి సోవియట్ నాయకత్వం ఉపయోగిస్తున్న కొత్త పద్ధతులతప్ప ఇవి మరేమీ కావన్నారు

కాశ్మీర్‌లో ఖనిజ పరిశీలన

బెంగుళూర్, జూన్ 10

జమ్మూ, కాశ్మీర్‌లలోని ఖనిజ సంపదను పరిశీలించడంలో త్వరితంగా పని సాగించేటందుకు భూగర్భ పరిశోధనశాఖ అనుబంధ కార్యాలయం ఒకటి శ్రీనగర్‌లో తెరవబడుతుంది. జూన్ ఆఖరువారంలో కేంద్ర సహజ సంపదల మంత్రి శ్రీ కె. డి మాలవీయ దీనికి ప్రారంభోత్సవం జరుపుతారు

జమ్మూలోని లడక్ ప్రాంతంలో ఖనిజాల పరిశీలనకై నిపుణు ప్రభుత్వం కొందరు భూగర్భ శాస్త్రవేత్తల్ని పంపింది. వారు తమ నివేదికను త్వరగా చేశారు

దీని ప్రకారం బోర్గు, లిగ్నైట్, రాగి, గంధకం, సీసం, జింక్, జిప్సం, మన్నపురాయి ఇక్కడ బాగా దొరుకుతుందని తెలుస్తుంది

న్యూఢిల్లీ, జూన్ 11

కేంద్ర ఆహారశాఖ మాజీ మంత్రి కీ. శే. రఫీ అహమ్మద్ కిద్వాయ్ స్మారకార్థం ఉత్తర ప్రదేశ్‌లోని ఆయన స్వగ్రామంమసౌలీలోసమాధిని నిర్మించడానికై ప్రయత్నాలు జరుగుతున్నాయి దీనికి ఖర్చు అంచనా రు 1,15,000 అ.

మాస్కో విమానాల ప్రదర్శనం

అమెరికన్ సైన్యాధ్యక్షులంతా పోకూడదని ఐసెన్ హోవర్ అభిమతం

వాషింగ్టన్, జూన్ 11

అమెరికన్ సైన్యాధ్యక్ష వర్గాల వారు కులందరూ మాస్కోలో జూన్ 24 న జరిగే విమానాల ప్రదర్శనానికి హాజరవ్వాలని సోవియట్ సూచించగా, ఐసెన్‌హోవర్ నిరాకరించారు.

ఈ ప్రదర్శనానికి హాజరవలసిందిగా, సోవియట్ పంపిన ఆహ్వానాన్ని అమెరికన్ విమాన దళాధిపతి జనరల్ నాథన్ ట్వైనింగ్ ఈవరకే అంగీకరించారు.

వాల్టర్ రీడ్ ఆస్పత్రిలో తన సహాయకుడైన షెర్మాన్ ఆడమ్స్‌తో సంప్రతించి, అధ్యక్షుడు పైనపేర్కొన్న నిర్ణయాన్ని చేశారు. అయితే విమాన ప్రదర్శనం జరిగిన తర్వాత సైన్యాధ్యక్ష వర్గాల వారు కులు కొందరు రష్యా వెళ్ళడానికి ఐసెన్‌హోవర్ సుముఖత వెలిబుచ్చారట. మాస్కో వెళుతూ తమకు ఇష్టమైన విషయాలను చూడ్డానికి వారికి అవకాశ మివ్వాలని కోరారట.

ఈశాన్య ఏజన్సీలో అస్సామీ భాష

షిల్లాంగ్, జూన్ 10

ఈశాన్య సరిహద్దు ఏజన్సీ (నెఫా)లో అస్సామీ భాషను తొలగించే వుద్దేశం అధికారులకు లేదని ఏజన్సీ ప్రభుత్వాధికారి ఒక ప్రకటన చేశారు ప్రస్తుతం విద్యాబోధ అస్సామీభాషద్వారానే జరుగుతున్నదనీ, కొన్ని ఏళ్ళదాకా ఆ భాష విచ్ఛిన్న విషయంగా బోధించబడుతూనే వుంటుందనీ ఆయన అన్నారు.

ఈశాన్య ఏజన్సీలో అస్సామీ భాష ద్వారా విద్యాబోధ జరగాలని అస్సామీ సాహిత్యసభ ఈ మధ్య చేస్తున్న ఆందోళనకు సమాధానంగా ఏజన్సీ ప్రభుత్వోద్యోగి ఈ ప్రకటన చేశారు.

దక్షిణప్రదేశ్ కావాలనే వారికుంటి వాదనలు

కామరాజ్ నాడార్ నిరసన

కోయంబత్తూర్, జూన్ 11

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ నివేదికలో సిఫారసుచేసిన రూపంలో నూతన మద్రాసురాష్ట్రం కొంతమంది అనుకుంటున్నట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండానే త్వరలో ఏర్పడగలదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ ఇక్కడన్నారు

ఇక్కడికి 15 మైళ్ళ దూరంలో వున్న పొల్లాచ్చిలో వ్యవసాయదారుల మహాసభలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ యిలా అన్నారు

దక్షిణ ప్రదేశ్ కావాలేమాకు కేరళలోవున్న నదీజలాలను తమిళనాడు తన వ్యవసాయానికి వినియోగించుకొనే అవకాశం వుంటుందని వాదిస్తారు ఇర్రిగేషన్ వ్యవహారాలను దక్షిణప్రదేశ్ నిర్మాణంతో ముడిపెట్టి ప్రజలను ఈవిధంగా గందరగోళంలో పడేస్తున్నారు మద్రాసులోలేకపోయి నప్పటికీ కేరళ తనజలాన్ని తమిళనాడుకు సరఫరా చేయడానికి సంసిద్ధంగానే వుండగలదు.

బహుభాషా వేత్త దేశపర్యటన

వాడుక భాషలను అధ్యయనం చేసేందుకు

అంబాలా, జూన్ 11

దక్షిణదేశ సంఘ సేవకుడు, హిందీ ప్రచారకుడూ అయిన శ్రీ పి. యస్ పరమేశ్వరన్ పంజాబులో వాడుక భాషను గురించి అధ్యయనం చేసేందుకుగాను ఇక్కడికి వచ్చారు.

బహుభాషావేత్తా అయిన శ్రీ పరమేశ్వరన్ 1950 లో కేరళపర్యటన ప్రారంభించారు. ఇప్పటి వరకూ ఆయన కేరళ, మద్రాసు, బెంగాల్, అస్సామ్, ఉత్తర ప్రదేశ్‌లలో పర్యటించి, ఆయా రాష్ట్రాల్లో ప్రజల వాడేభాషలను గురించి అధ్యయనం చేశారు.

బొంబాయినుండి బయలుదేరిన మొట్టమొదటి పెట్రోలియంతో నడిచే జ్యోతి నేడుకొచిన్ రేవుకు చేరుతున్నది.

... సంపాదకుడు. ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, లకింగ్ హోం పేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరి హనుమంతరావు, (అధ్యక్షులు) కంధంవాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు.